RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు


విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD సంపుటి : 10 సంచిక : 225 గురువారం 13 - 03 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

# ప్రభుత్వం కంటే ప్రైవేట్ పాఠశాలలు గొప్పవా?



- కొత్తగా బాధ్యతలు చేపడుతున్న జూనియర్ లెక్చరర్లకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు
- తెలంగాణ సాధనలో నిరుద్యోగులు క్రియాశీల పాత్ర పోషించారని వెల్లడి
- కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలి
- వంద అసెంబ్లీ స్థానాల్లో యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు
- జూనియర్ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపిక అయిన 1,532 మందికి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు

నిరుద్యోగ సమస్య తెలంగాణ ఉద్యమాన్ని ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిందని, రాష్ట్ర సాధనలో నిరుద్యోగులు క్రియాశీల పాత్ర పోషించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమానికి నిరుద్యోగులు పునాదులుగా మారారని తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జూనియర్ లెక్చరర్, పాలిటెక్నిక్ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపిక అయిన 1,532 మందికి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. కొత్తగా ఉద్యోగ బాధ్యతలు చేపడుతున్న వారికి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపించాలని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉద్యమం పట్ల బాధ్యత లేక నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దొరకలేదని ఆరోపించారు. గత బీఆర్?ఎస్? ప్రభుత్వ పెద్దల ఉద్యోగాలు తీస్తేనే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని తాను చెప్పినట్లు రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.

- మిగతా 2 లో

## మార్చి 27 వరకు తెలంగాణ బడ్జెట్ సమావేశాలు



2లో

- ⌘ బీఏసీలో కీలక నిర్ణయాలు..!
- ⌘ బుధవారం బడ్జెట్ సమావేశాలు ప్రారంభం
- ⌘ ఈ నెల 19న రాష్ట్ర బడ్జెట్‌ని ప్రవేశపెట్టేందుకు తీర్మానం
- ⌘ నేడు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

## దాదాపు 9 నెలల తర్వాత భూమి మీదకు సునీతా విలియమ్స్



2లో

- ★ స్పేస్‌ఎక్స్ సంస్థ ద్వారా భూమికి తిరిగి వచ్చేందుకు సిద్ధం
- ★ సాంకేతిక సమస్యలతో 8 నెలల ఆలస్యం
- ★ సునీతా విలియమ్స్ భద్రంగా భూమికి చేరేందుకు తగిన ఏర్పాట్లు
- ★ సునీతా రాక కోసం అంతరిక్ష పరిశోధకులు, భారతీయులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూపు

## భారత్, మారిషస్ మధ్య కీలక ఒప్పందాలు

- మోదీకి ఆ దేశ అత్యున్నత పురస్కారం!
- మారిషస్ కొత్త పార్లమెంట్‌కు భారత్ సహకారం
- వ్యూహాత్మక భాగస్వామ్యమే లక్ష్యంగా!
- గ్లోబల్ సౌత్ అభివృద్ధే ధ్యేయం!



భారత్, మారిషస్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా 8 కీలక ఒప్పందాలపై సంతకాలు చేశాయి. వాణిజ్యం, సముద్ర భద్రత సహా 8 కీలక రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకునేందుకు వీలుగా ఈ ఒప్పందాలు చేసుకున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ 2 రోజుల

- మిగతా 2 లో

## ఏడాదికో సినిమాకు గద్దర్ అవార్డు



2లో

- గద్దర్ అవార్డుల విధివిధానాలు ఖరారయ్యాయన్న ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు
- 2014 నుంచి 2023 వరకు ఒక్కో ఏడాదికి ఒక్కో సినిమాకు గద్దర్ అవార్డు
- అవార్డుల విషయాన్ని వివాదం చేయొద్దని విజ్ఞప్తి
- నంది అవార్డుల తరహాలోనే గద్దర్ అవార్డులు

## దశలవారీగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు



2లో

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను దశలవారీగా చెల్లిస్తామని విద్యాశాఖ
- మంత్రి నారా లోకేశ్‌స్పష్టం
- జీవో 117 వల్ల 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరం
- టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్టును అమలు చేస్తాం..
- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

## ఆరు లైన్ల విస్తరణ దిశగా హైదరాబాద్-విజయవాడ-మచిలీపట్నం రహదారి



2లో

- » విజయవాడ వరకు భూసేకరణ పూర్తయినందున తక్షణం
- » విస్తరణ పనులకు టెండర్ల పిలవాలని ఆదేశం
- » రెండు ప్యాకేజీల కింద టెండర్లను పిలవాలన్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ
- » 12 ఆర్‌ఓబీలు 5 రోప్‌వేల మంజూరుకు సుముఖత

# తెలంగాణ రాష్ట్రానికి రైతులే ఆత్మ

- తెలంగాణలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి
- ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగం
- తెలంగాణ ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి
- మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.5005.95 కోట్లు ఆదా
- మహాలక్ష్మి పథకం గేమ్‌ఛేంజర్



తెలంగాణలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలనుద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించారు. తెలంగాణ ప్రజల కలల సాకారానికే ఈ బడ్జెట్ ప్రవేశపెడుతోందన్నారు. ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందని పేర్కొన్నారు. “మా ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉంది. అన్నివర్గాల అభ్యున్నతే లక్ష్యం. రైతులు, మహిళలు, యువతకు అన్నివిధాలా సహకారం అందిస్తాం. రైతుల అభివృద్ధికి ప్రత్యేక

- మిగతా 2 లో

## మొదటిపేజీ తరువాయి

# దాదాపు 9 నెలల తర్వాత భూమి మీదకు సునీతా విలియమ్స్



భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ దాదాపు 9 నెలల తర్వాత భూమి మీదకు తిరిగి రానున్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అనుకున్న కంటే ఎక్కువ కాలం గడిపిన ఆమె, స్పేస్ఎక్స్ సంస్థ ద్వారా భూమికి తిరిగి వచ్చేందుకు సిద్ధమవుతున్నారు.

**స్పేస్ఎక్స్ క్రూ-10 ప్రయోగం**

సునీతా విలియమ్స్ స్పేస్ఎక్స్ క్రూ-10 వ్యోమనౌక ద్వారా భూమికి చేరుకోనున్నారు. ఈ రోజు క్రూ-10ను ప్రయోగించనుండగా, ఇది ఈ నెల 16న సునీతా సహా మరో వ్యోమగామిని భూమికి తీసుకురానుంది. ఈ మిషన్ విజయవంతంగా పూర్తయితే, ఇది మరొక చారిత్రక ఘట్టంగా నిలిచిపోనుంది.

**సాంకేతిక సమస్యలతో 8 నెలల ఆలస్యం**

సునీతా విలియమ్స్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో కేవలం కొన్ని నెలల మిషన్ కోసం వెళ్లినప్పటికీ, సాంకేతిక సమస్యల కారణంగా 8 నెలల పాటు అక్కడే ఉండాల్సి వచ్చింది.సమస్యల కారణంగా, ఆమె తిరిగి రావడానికి చాలా ఆలస్యం కావాల్సి వచ్చింది.

**భూమి మీదకు రాకపై ఎదురుచూపులు**

స్పేస్ఎక్స్ టీములు సునీతా విలియమ్స్ భద్రంగా భూమికి చేరేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నాయి.సురక్షితంగా బయలుదేరి భూమిపై సముద్రంలో లేదా భద్రమైన ప్రదేశంలో ల్యాండ్ అయ్యేందుకు క్రూ-10 దశల వారీగా మిషన్ను అమలు చేయనుంది. సునీతా రాక కోసం అంతరిక్ష పరిశోధకులు, భారతీయులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# మార్చి 27 వరకు తెలంగాణ బడ్జెట్ సమావేశాలు



ఈ నెల 27 వరకు తెలంగాణ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. బుధవారం బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించారు. అనంతరం శాసనసభ రేపటికి వాయిదాపడింది. ఆ తర్వాత అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది.శాసనసభ భవనంలోని స్పీకర్ చాంబర్లో జరిగిన సమావేశంలో ప్రభుత్వం తరపున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ తరపున మాజీ మంత్రులు హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, సీపీఐ నుంచి కూనమనేని సాంబశివరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈ నెల 19న రాష్ట్ర బడ్జెట్ని ప్రవేశపెట్టేందుకు తీర్మానించారు. గురువారం (13న) గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనున్నది. 14న హోలీ పండుగ సందర్భంగా అసెంబ్లీకి సెలవు ఉంటుంది. 15 గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ఉంటుంది.. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఉంటాయి. 16న ఆదివారం సెలవు ఉంటుంది. 17, 18 ప్రభుత్వ బిజినెస్ ఉంటుందని.. రిజర్వేషన్ల బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. 19న అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రవేశపెడుతారు. 20న సెలవు, 21న బడ్జెట్పై సాధారణ చర్చ ఉంటుంది. 22, 24, 25, 26 పద్దులపై, 27 ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ జరుగనున్నది.

# దశలవారీగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను దశలవారీగా చెల్లిస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. పీజీ విద్యార్థులకు గత ప్రభుత్వం తొలగించిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తిరిగి తీసుకువస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వమే బకాయిలు పెట్టిందని, దీనిపై చర్చించేందుకు సిద్ధమని సవాల్ చేశారు. సభలో చర్చించకుండా వైకాపా సభ్యులు బయటకు వెళ్లిపోయి తోకముడిచారని ఎద్దేవా చేశారు. విద్యాశాఖలో సంస్కరణలపై శాసన మండలిలో స్వల్ప వ్యవధి చర్చ జరిగింది. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సమాధానం ఇచ్చారు.

**టీచర్లపై పెట్టిన కేసులు మాఫీ చేసే బాధ్యత మాది...**

జీవో 117 వల్ల 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. టీచర్లపై గతంలో పెట్టిన కేసులన్నింటినీ మాఫీ చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. టీచర్లకు యాప్‌ల భారం తగ్గిస్తున్నామని, నోట్ బుక్‌లు, పుస్తకాలు, బెల్టులు, బ్యాగ్‌లు, చిక్కీల పైనా గత సీఎం జగన్ తన ఫొటో ముద్రించుకోగా.. ఇకపై ప్రభుత్వ ముద్రతోనే పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పార్టీ రంగుల్లేకుండా సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా కిట్లు ఇస్తామన్నారు. పిల్లలకు యూనిఫాంలు మార్చి.. నాణ్యమైనవి ఇస్తున్నామన్నారు. భారం లేకుండా పుస్తకాల సంఖ్య తగ్గించినట్లు తెలిపారు. పుస్తకాలు, బ్యాగ్‌లపై ప్రభుత్వ లోగో ఉంటుంది కానీ, సీఎం, ఉప ముఖ్యమంత్రి, మంత్రి ఫొటోలు ఎక్కడా పెట్టలేదన్నారు.

**టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్టును అమలు చేస్తాం..**

రాబోయే 5 ఏళ్లలో చిక్కీల కింద రూ. 240 కోట్లు, కోడి గుడ్లపై రూ.144 కోట్లు ప్రభుత్వం సేవ్ చేస్తుందని, చాలా పారదర్శకంగా టెండర్లు పిలిచి ప్రభుత్వ సొమ్ము ఆదా చేశామన్నారు. ప్రతి గ్రామానికి మోడల్ ప్రైమరీ స్కూల్‌ను ఏర్పాటు చేయాలనేది లక్ష్యమన్నారు. 1 క్లాస్ 1 టీచర్ విధానాన్ని అమలు చేయాలన్నది లక్ష్యమని, కేజీ నుంచి పీజీ వరకు సిలబస్ మానిటరింగ్ చేస్తామన్నారు. పుస్తకాల్లో ప్రతి ఛాప్టర్‌కు క్యూఆర్ కోడ్ అమలు చేస్తున్నామన్న లోకేశ్.. ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే' గా అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.అమరావతిలో ప్రపంచస్థాయిలో టీచర్ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నామన్నారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారి సీనియారిటీ జాబితాను ప్రకటించామని, జాబితాపై అభ్యంతరాలు తీసుకున్న తర్వాత ఆన్‌లైన్ చేస్తామన్నారు. టీచర్ ట్రాన్స్‌ఫర్ యాక్టును అమలు చేస్తామని, డీఎస్సీ నోటిఫికేషన్ తప్పకుండా విడుదల చేస్తామన్నారు. ఈ ఏడాదిలోపే ఉపాధ్యా యులను నియమించే బాధ్యత తీసుకుంటామన్నారు.

# భారత్, మారిషస్ మధ్య కీలక ఒప్పందాలు

మొదటిపేజీ తరువాయి

పర్యటన కోసం మారిషస్ వెళ్లారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ఈ కీలక ఒప్పందాలు జరిగాయి.దీని ప్రకారం, ఇరుదేశాలు క్రాస్?బోర్డర్? లావాదేవీల కోసం జాతీయ కరెన్సీల వినియోగాన్ని ప్రోత్సహించడం, సముద్ర డేటాను పంచుకోవడం, మనీలాండరింగ్?ను ఎదుర్కోవడానికి ఉమ్మడిగా కృషి చేయాలని ఒప్పందం చేసుకున్నాయి. అంతేకాదు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (ఎంఎస్?ఎంఈ) రంగంలో పరస్పర సహకారం అందించుకోవాలని నిర్ణయించాయి.

**గ్లోబల్ సౌత్ అభివృద్ధే ధ్యేయం!**

ఈ సందర్భంగా మోదీ పేద దేశాల (గ్లోబల్ సౌత్?) అభివృద్ధి కోసం మాట్లాడారు. గ్లోబల్ సౌత్ అయినా, ఆఫ్రికా ఖండం అయినా మారిషస్, భారత్‌కు కీలక భాగస్వామి అని మోదీ అన్నారు. ఇరు దేశాలను అనుసంధానించేది హిందూ మహాసముద్రం మాత్రమే కాదనీ, సంస్కృతి, సంప్రదాయాలు కూడా అని పేర్కొన్నారు. మారిషస్‌లో కొత్త పార్లమెంట్ భవన నిర్మాణానికి భారత్ సహకరించనుందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రజాస్వామ్యానికి తల్లి వంటి భారత్ నుంచి మారిషస్‌కు ఇదొక కానుకగా భావిస్తున్నట్టు పేర్కొన్నారు.మారిషస్ పర్యటనలో భాగంగా తొలుత ఆ దేశ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాంతో మోదీ భేటీ అయ్యారు. అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో పలు ప్రకటనలు చేశారు. ఈ కార్యక్రమం తర్వాత రాజధాని పోర్ట్ లూయిలో నిర్వహించిన మారిషస్ 57వ నేషనల్ డే వేడుకల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 140 కోట్ల మంది భారతీయుల తరఫున మారిషస్ ప్రజలకు నేషనల్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. నేషనల్ డే రోజున మరోసారి అక్కడ ఉండటం తన అదృష్టంగా మోదీ పేర్కొన్నారు. ఈ ఈవెంట్‌లో ఐఎన్?ఎస్? ఇంఫాల్, నేవీ హెలికాప్టర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారత నేవీకి చెందిన ఓ బృందం కవాతు ఆకట్టుకుంది.

**విజన్-మహాసాగర్**

గ్లోబల్ సౌత్ కోసం విజన్-మహాసాగర్‌ను ఇరు దేశాలు ప్రకటించాయి. ఈ సందర్భంగా మారిషస్ భారత్‌కు కీలక భాగస్వామి అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్-మారిషస్‌ను అనుసంధానించేది హిందూ మహాసముద్రం మాత్రమే కాదని, సంస్కృతి, సంప్రదాయాలని ప్రధాని మోదీ చెప్పారు. రెండు దేశాల బంధాన్ని మెరుగైన వ్యూహాత్మక భాగస్వామ్య హోదాకు తీసుకెళ్లాలని మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం, తాను నిర్ణయించినట్టు మోదీ తెలిపారు. పదేళ్ల క్రితం "సెక్యూరిటీ అండ్



గ్రోత్ ఫర్ ఆల్ ఇన్ ది రీజియన్"కు మారిషస్ నుంచే పునాది వేసినట్టు గుర్తు చేశారు. ఈ ప్రాంత శ్రేయస్సు, స్థిరత్వం కోసం సాగర్ విజన్‌తో ముందుకొచ్చామన్న ఆయన, గ్లోబల్ సౌత్ దేశాల కోసం మహాసాగర్ విజన్‌ను ప్రకటిస్తున్నట్టు తెలిపారు."పదేళ్ల క్రితం, విజన్ "సాగర్" కింద ఈ ప్రాంతంలోని అందరికీ భద్రత ,వృద్ధి అనే పునాదిని వేశాం. గ్లోబల్ సౌత్ కోసం మా విజన్-మహాసాగర్. ఇందులో భాగంగా అభివృద్ధి కోసం వాణిజ్యం, స్థిరమైన వృద్ధి కోసం సామర్థ్య నిర్మాణం, భాగస్వామ్య భవిష్యత్తు కోసం పరస్పర భద్రతను మహాసాగర్ విజన్‌లో చేర్చనున్నాం."

మోదీకి మారిషస్ అత్యున్నత పురస్కారం

రెండు రోజుల పర్యటనలో భారత ప్రధాని మోదీ మారిషస్? జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మారిషస్? అధ్యక్షుడు ధరమ్ గోకుల్ ఆ దేశ అత్యున్నత పురస్కారమైన 'గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్'ను మోదీకి ప్రదానం చేశారు. ఇది ఇరుదేశాల మధ్య శతాబ్దాలుగా ఉన్న సాంస్కృతిక, చారిత్రక బంధాలకు ప్రతీకగా ఆయన అభివర్ణించారు.

# ఆరు లైన్ల విస్తరణ దిశగా హైదరాబాద్-విజయవాడ-మచిలీపట్నం రహదారి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్-విజయవాడ-మచిలీపట్నం రహదారిని (ఎన్‌హెచ్ 65) ఆరు వరుసలుగా విస్తరించడానికి కన్సల్టెంట్‌ను పిలిచినట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. విజయవాడ వరకు భూసేకరణ పూర్తయినందున తక్షణమే విస్తరణ పనులకు టెండర్లు పిలవాలని రాష్ట్ర మంత్రి కోమటి రెడ్డి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఆ మేరకు విజయవాడ వరకు ఒక ప్యాకేజీ, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో ప్యాకేజీ ప్రకారం పనులు చేపట్టడానికి రెండు నెలల్లో టెండర్లు పిలవాలని గడ్కరీ సంబంధిత అధికారులను ఆదేశించారు.రెండు నెలల్లో అన్నీ అనుమతులు : రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తరభాగానికి రెండు నెలల్లో అన్ని అనుమతులు మంజూరుచేసి కేంద్ర క్యాబినెట్‌కి పంపుతామని నితిన్ గడ్కరీ హామీ ఇచ్చినట్లు తెలంగాణ రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, గడ్డం వంశీకృష్ణ, రఘువీర్‌రెడ్డి, రఘురాంరెడ్డిలతో కలిసి దిల్లీలో కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి గడ్కరీని కలిశారు. తాము విన్నవించిన ఆరు అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో 95 శాతం భూసేకరణ పూర్తయింది. కేంద్రం నుంచి అనుమతి వచ్చాక రైతులకు పరిహారం చెల్లిస్తామని,



దక్షిణ భాగానికి అలైన్‌మెంట్ ప్రతిపాదనలు పంపాలని గడ్కరీ సూచించారు.రామ్మోహన్‌నాయుడికి ధన్యవాదాలు : అనంతరం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీలు పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడిని కలిసి మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. మరో 15 రోజుల్లో ఎయిర్ పోర్టు కోసం భూసేకరణ పూర్తవనున్నట్లు చెప్పారు. దిల్లీలో 5.5 ఎకరాల్లో నూతనంగా నిర్మించబోయే తెలంగాణ భవన్‌కు వారం పదిరోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు.అనర్హత వేటు తప్పించుకోవడానికే అసెంబ్లీకి కేసీఆర్ : వరుసగా అసెంబ్లీకి గైర్హాజరైతే అనర్హత వేటు పడుతుందనే భయంతోనే మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు అసెంబ్లీకి రావడానికి సిద్ధమయ్యారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పదేళ్లు కొనసాగుతారని, మార్పు అనేది ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారమేనని కొట్టిపడేశారు.


**12 ఆర్ఓబీలు 5 రోప్‌వేల మంజూరుకు సుముఖత**

సేతుబంధన్ పథకం కింద రూ.887.45 కోట్ల విలువైన 12 ఆర్ఓబీ(రోడ్ ఓవర్ బ్రిడ్జి)ల మంజూరుకు కేంద్ర మంత్రి అంగీకరించారు.62 కిలోమీటర్ల శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ డీపీఆర్(డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్) తయారీని వేగవంతంచేయాలని కోరగా దానిపై ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయాలని గడ్కరీ అధికారులను ఆదేశించారు.కృష్ణా నదిపై కొల్లాపుర్ వద్ద రూ.1,200 కోట్లతో కేబుల్ వంతెన నిర్మాణానికి టెండర్లు పిలవడానికి ఏర్పాటు చేస్తున్నట్లు నితిన్ గడ్కరీ చెప్పారు.కేంద్ర ప్రభుత్వం పర్వతమాల ప్రాజెక్టు కింద యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయం (2 కిలో మీటర్లు), భువనగిరి కోట (1 కిలో మీటర్లు), నల్గొండ పట్టణంలోని హనుమాన్ కొండ (2 కిలో మీటర్లు), నాగార్జునకొండ (5 కిలో మీటర్లు), రామగిరి కోట (2 కిలో మీటర్ల)కు రోప్‌వేలు అడిగాం. వాటిపై కేంద్ర మంత్రి సుముఖత వ్యక్తం చేశారని కోమటిరెడ్డి వివరించారు.ఎన్‌హెచ్ 163లో హైదరాబాద్ నుంచి మన్నెగూడ వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి నితిన్ గడ్కరీ అంగీకరించినట్లు వెల్లడించారు.

# ప్రభుత్వం కంటే ప్రైవేట్ పాఠశాలలు గొప్పవా?

మొదటిపేజీ తరువాయి

**ప్రభుత్వం కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50,000కు పైగా నియామకాలు చేపట్టామని, ఉద్యోగ నియామకాలకు సంబంధించి కోర్టుల్లో ఉన్న చిక్కుముళ్లు విప్పుతూ సమస్యలు పరిష్కరించామని సీఎం అన్నారు. గతంలో సంతలో సరుకులా ప్రశ్నపత్రాలు అమ్మారని ఆరోపించారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉందని పెద్దలు చెప్పారని, 30,000 ప్రభుత్వ పాఠశాలల్లో 25 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. 11,000 ప్రైవేటు పాఠశాలల్లో 36.7లక్షల మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. ప్రభుత్వం కంటే ప్రైవేటు పాఠశాలలు గొప్పవా ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు రూ.25వేల వరకు ఖర్చు అవుతుంటే, ప్రభుత్వ బడుల్లో రూ.లక్ష వరకు ఖర్చు అవుతోందని అన్నారు.గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ స్కూళ్లకు భవనాలు లేవని, 58 యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.11 వేల కోట్లు కేటాయించామని అన్నారు. వంద అసెంబ్లీ స్థానాల్లో యంగ్ ఇండియా స్కూళ్లు ఏర్పాటు చేస్తాం హామీ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తును విద్యాశాఖ తీర్చిదిద్దాలని తెలిపారు. గతంలో విద్యాశాఖ నిర్లక్ష్యానికి గురైందని ఆరోపించారు. విద్యాశాఖను ప్రక్షాళన చేసి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని, విద్యకు ప్రాధాన్యం ఇచ్చి విద్యాశాఖకు రూ.21,650 కోట్లు కేటాయించామని ఆయన వివరించారు."కొత్తగా బాధ్యతలు చేపడుతున్న జూనియర్ లెక్చరర్లకు అభినందనలు. కొత్త అధ్యాపకులు రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించాలి. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ స్కూళ్లకు భవనాలు లేవు.



58 యంగ్ ఇండియా స్కూళ్లకు రూ.11 వేల కోట్లు కేటాయించాం. వంద అసెంబ్లీ స్థానాల్లో యంగ్ ఇండియా స్కూళ్లు ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు.

# ఏడాదికో సినిమాకు గద్దర్ అవార్డు

మొదటిపేజీ తరువాయి

ఏప్రిల్‌లో కనీవినీ ఎరుగని రీతిలో ఘనంగా గద్దర్ అవార్డుల వేడుకలను నిర్వహించబోతున్నట్లు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు వెల్లడించారు. గతంలో ఉన్న నంది అవార్డుల తరహాలోనే స్వల్ప మార్పులు చేసి గద్దర్ అవార్డుల విధి విధానాలు ఖరారు చేసినట్లు పేర్కొన్న దిల్ రాజు తెలుగు చిత్రాలతోపాటు ఉర్దూ చిత్రాలకు కూడా గద్దర్ అవార్డుల్లో ప్రాధాన్యత ఉంటుందన్నారు.చలనచిత్ర పరిశ్రమను ప్రోత్సహించేందుకు : రాష్ట్ర ప్రభుత్వం సినీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల వేడుకకు సర్వం సిద్ధమవుతున్నట్లు తెలంగాణ ఫిల్మ్ డెవలప్?మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు తెలిపారు. ఈ అవార్డులకు సంబంధించి ప్రముఖ దర్శకులు బి.నర్సింగరావు ఛైర్మన్‌గా విధివిధానాలు, అవార్డుల పేరు, లోగో రూపకల్పన జరిగిందని, వాటికి ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు దిల్ రాజు వెల్లడించారు.గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల పేరుతో 2024 సంవత్సరం నుంచి ప్రతి ఏటా అవార్డులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. గతంలో నంది అవార్డుల తరహాలోనే గద్దర్ అవార్డులు ఉంటాయని, అందులో చిన్న చిన్న మార్పులు చేసినట్లు దిల్ రాజు తెలిపారు. పైడి జయరాజ్, కాంతారావు పేర్లతో ప్రత్యేక అవార్డులు ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ అవార్డుల వేడుకలను ఏప్రిల్‌లో అంగరంగవైభవంగా నిర్వహించనున్నట్లు వెల్లడించిన దిల్ రాజు 2014 జూన్ నుంచి 2023 డిసెంబర్ 31 వరకు కూడా ఒక్కో ఉత్తమ చిత్రానికి గద్దర్ అవార్డులు ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు.తెలుగు చిత్రాలతోపాటు ఉర్దూ చిత్రాలకు కూడా ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అలాగే 2024కు సంబంధించి అన్ని కేటగిరిల్లోనూ అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. 2024కు ముందు సింహా అవార్డులను అప్పటి ప్రభుత్వం ప్రకటించిన క్రమంలో వాటి కోసం నగదు చెల్లించిన వారికి ఆ నగదును తిరిగి ఇవ్వనున్నట్లు దిల్ రాజు వివరించారు.

**గద్దర్ అవార్డులను ఎవరూ వివాదం చేయొద్దు :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇస్తున్న గద్దర్ అవార్డులను ఎవరూ వివాదం చేయవద్దని విజ్ఞప్తి చేసిన దిల్ రాజు సినీ పరిశ్రమలో ఒక పండుగలా గద్దర్ అవార్డుల వేడుకను నిర్వహించుకుందామని పిలుపు నిచ్చారు. దరఖాస్తుల స్వీకరణ మొదలైందని, వారం రోజుల్లో జ్యూరీని నియమించి దరఖాస్తులను స్క్రీనింగ్ చేస్తామని వెల్లడించారు. జ్యూరీ సభ్యులుగా ఎఫ్?డీసీతోపాటు సినీ పరిశ్రమ పెద్దలు కూడా ఉంటారని తెలిపారు. తెలంగాణలో సినీ పరిశ్రమకు అంతర్జాతీయ హబ్?గా తీర్చిదిద్దేందుకు సంబంధించిన ప్రణాళికలను ఎఫ్?డీసీ ద్వారా చర్చించామని, ఈ అవార్డుల వేడుకలు ముగిసిన తర్వాత వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.ఆ కేటగిరిల్లో గద్దర్? అవార్డులు : ఉత్తమ తెలుగు, ఉర్దూ చిత్రాలతో పాటు జాతీయ సమగ్రతా చిత్రం సహా 11 కేటగిరిలో గద్దర్ తెలంగాణ అవార్డులను ఇవ్వనున్న ప్రభుత్వం ఉత్తమ ప్రజాదరణ పొందించిన చిత్రం కేటగిరికి డాక్టర్ ఎం. ప్రభాకర్ రెడ్డి పేరుతో పురస్కారాన్ని అందించనుంది. అలాగే ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటుడు సహా మొత్తం 21 మందికి వ్యక్తిగత అవార్డులను, స్పెషల్ జ్యూరీ అవార్డులను కూడా ఇవ్వనున్నట్లు దిల్ రాజు వెల్లడించారు."గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఎలాంటి అవార్డులు ఉన్నాయో వాటన్నింటిని ఉంచుతూ ఒకటి రెండు మార్పులు చేయడం జరిగింది. పైడి జయరాజు, కాంతారావు పేరు మీద ప్రత్యేక అవార్డులు చేర్చాం. ఉర్దూ సినిమాను కూడా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో బెస్ట్ ఫిల్మ్ అవార్డును పెట్టడం జరిగింది. ప్రతి సంవత్సరం కూడా ఒక బెస్ట్? ఫిల్మ్? అవార్డును ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం"- దిల్ రాజు, ఎఫ్‌డీసీ ఛైర్మన్.

# తెలంగాణ రాష్ట్రానికి రైతులే ఆత్మ

మొదటిపేజీ తరువాయి

చర్యలు తీసుకుంటాం.ఘనమైన సంస్కృతికి నిలయం తెలంగాణ ప్రజల కోసం గద్దర్, అంజయ్య వంటి ఎందరో కృషి చేశారు. జననీ జయకేతనం రాష్ట్ర గీతంగా చేసుకున్నాం. సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరించుకున్నాం. అభివృద్ధి, ప్రగతి వైపు తెలంగాణ అడుగులు వేస్తోంది. రాష్ట్రానికి రైతులే ఆత్మ.. వారి అభివృద్ధికి కృషి చేస్తున్నాం. ప్రజల కోసం నిరంతరం శ్రమించే వాళ్లే అన్నదాతలు. రాష్ట్ర అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది. దేశంలో అత్యధికంగా ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ. అన్నదాతలకు రుణమాఫీ చేశాం.. ఇదే మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. 23.35 లక్షల మంది కర్షకులకు ప్రయోజనం కల్పించాం.'రైతు భరోసా కింద ఎకరానికి రూ.12 వేల చొప్పున వారికి అందిస్తున్నాం. రైతు నేస్తం అమలు చేస్తున్నాం. వరి పంటకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నాం. అన్నదాతల కోసం వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశాం.



మహాలక్ష్మి పథకం గేమ్‌ఛేంజర్‌గా మారింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నాం. మహిళలకు 149.63 కోట్ల ఉచిత బస్సు ట్రిప్పులను కల్పించాం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.5005.95 కోట్లు ఆదా అయింది. ఇందిరా మహిళాశక్తి మిషన్ పాలసీ ద్వారా రూ.లక్ష కోట్ల ఆర్థిక సహాయం చేయడమే లక్ష్యం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా యువతకు సాధికారత లభిస్తోంది. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అగ్రశ్రేణి శిక్షణ అందుతోంది. సివిల్ సర్వీసు పరీక్షల ఆశావహుల కోసం రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం తెచ్చాం. గతేడాది 55 వేల మందిగా పైగా యువత ప్రభుత్వోద్యోగాలు పొందారు. ఆరోగ్యశ్రీ పథకం కవరేజీ రూ.10 లక్షల వరకు పెంచాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు బిల్లు ప్రతిపాదించాం. ఎస్సీ ఉపవర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనున్నాం." అని గవర్నర్ అన్నారు. గవర్నర్ ప్రసంగం అనంతరం శాసనసభ గురువారానికి వాయిదా పడింది.

# అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి

- సామాజిక సాంకేతిక రంగాలలో పురోగతిని ప్రోత్సహించాలి
- మహిళ విద్యావంతురాలు అయితే కుటుంబంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగ
- మహిళల మేధో శక్తి చాలా గొప్పది
- ఆరోగ్య సంరక్షణ ఆర్థిక స్వావలంబన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- మహిళలు కోటీశ్వరులు కావాలని ఉద్దేశం మన ముఖ్యమంత్రిది
- స్త్రీ శిశు సంక్షేమ వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్






**భువనగిరి , మార్చ్ 12 తెలంగాణ సేన న్యూస్ :** అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ ఉద్బోధించారు.బుధవారం కలెక్టరేట్ లో స్త్రీ శిశు సంక్షేమ వయోవృద్ధు ల శాఖ, ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు .కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మహిళలు ఎదిగితే సమాజం అభివృద్ధి చెందుతుందని,మహిళలు అన్ని రంగాల్లో ముందు కు రావాలి అన్నారు. మహిళా సాధికారతకు తోడ్పడాలని సూచించారు. అదనపు కలెక్టర్ గంగాధర్ జ్యోతి ప్రజ్వలన చేసి మహిళా దినోత్సవాన్ని ప్రారంభి మాట్లాడుతూ ,మహిళలు విద్య, ఉపాధి రంగాల్లో లింగ సమానత్వం, మహిళా సాధికారత, సాధించాలనీ, మహిళల హక్కులను కాపాడడం సామాజిక, సాంకేతిక రంగాల్లో పురోగతిని ప్రోత్సహించాలని,విద్య, ఉపాధి భద్రత వంటి రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం ద్వారా మహిళలు ముందుంటారని, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక స్వావలంబన, తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.ఒక మహిళ విద్యవంతురాలు అయితే కుటుంబంతో పాటు సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని, మహిళల మేధాశక్తి చాలా గొప్పదన్నారు.నాటి మహిళలు కంటే నేడు అన్ని రంగాలల్లో ముందు ఉంటున్నారన్నారు.. మహిళా సంక్షేమం కోసం మహిళ స్త్రీ సంక్షేమ శాఖ ద్వారా అమలు అవుతున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగలన్నారు. మహిళా సంఘాల ద్వారా జిల్లాలోని మహిళలు ఆర్థికంగా ఎదగలన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేజ్ చిస్తీ మాట్లాడుతూ అమ్మను పూజించాలి , భార్యను గౌరవించాలి అన్ని విధాలుగా మహిళలను అన్ని రంగాల్లో ముందుకు పోవాలన్నారు. మహిళలు కోటీశ్వరులు కావాలనే ఉద్దేశం మన ముఖ్యమంత్రి ది అని అందుకు ప్రభుత్వం మహిళల కొరకు అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపన్యాసాలు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ప్రదర్శన, మహిళ ఉత్తమ ఉద్యోగులకు బహుమతుల ప్రధానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెడ్ పి సీఈవో శోభ రాణి , జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, సఖి కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, జిల్లా పౌర సంబంధాల అధికారి అరుంధతి, జిల్లా ట్రెజరీ అధికారికి సంపూర్ణ, జిల్లా ఉపాధి కల్పనాధికారి సాహితీ, సీడీపీఓ లు.జ్యోత్స్న.శైలజ.స్వరాజ్యం. రమ. శశికళ.జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది..మహిళా సాధికారత టీం.మరియు.అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సంబంధిత అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

# ఎకరానికి రూ 30 వేల తో ఎండిన పంట పొలాల కౌలు రైతులను ఆదుకోవాలి

**వాగు చెరువు కాలువ ద్వారా మదీన చెరువును నింపాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**



**భువనగిరి ,మార్చ్ 12 తెలంగాణ సేన న్యూస్ :** ఎండిన వరి పంట పొలాలకు, ఎకరానికి రూ 30 వేలు పరిహారం ఇచ్చి కౌలు రైతులను ఆదుకోవాలని, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వడపర్తి గ్రామంలోని వాగు చెరువు నుంచి కాలువ ద్వారా మదీన చెరువును నీటితో నింపి రైతాంగానికి సాగునీరు, మూగ జీవాలకు తాగునీరు అందించాలని కోరారు. పోరు బాటలో భాగంగా బుధవారం భువనగిరి మండలం హన్మాపురం ఎండిపోయిన మదీనా చెరువును, వరి పొలాలను రైతులతో కలిసి పరిశీలించారు. నర్సింహ మాట్లాడుతూ గ్రామంలో చెరువును నింపితే అడుగంటిన బోరు బావుల్లో నీరు వచ్చి వరి పంట పొలాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు తాగడానికి నీరు దప్పిక తీరడానికి నీటి తొట్లను ఏర్పాటు చేయాలని కోరారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణం చెరువును నింపాలని, అప్పులతో సాగు చేస్తే బోరుబావులు ఎండిపోయి పెద్ద ఎత్తున పొలాలు ఎండి అన్నదాత పుట్టెడు దుఃఖంలో ఉన్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికీ కొందరికి రుణ మాఫీగాక, రైతు భరోసా అందక ఇబ్బందులు పడుతుంటే మరోపక్క వరి పొలాలు ఎండిపోవడంతో దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నారని ప్రభుత్వం రైతాంగానికి, కౌలు రైతులకు మేమున్నామని భరోసా కల్పిం చడానికి గ్రామాలలో అధికారులను పంపించి ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మా, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పాల్గొని మాట్లాడగా శాఖా కార్యదర్శి మోటే ఎల్లయ్య, సభ్యులు తోటకూరి గణేష్, తోటకూరి నాగరాజు తోపాటు రైతులు ఎర్రబోయిన అంజయ్య, ఎర్రబోయిన మల్లయ్య, ఎర్రబోయిన ఐలయ్య, వడ్లకొండ బాలరాజు, ఎర్రబోయిన నర్సింహ, బండి నర్సింహ, మూడుగుల అంజయ్య, నాయిని బాలయ్య, దుర్గం సురేష్ , దుర్గం శ్రీశైలం, ఎర్రబోయిన కిష్టయ్య, ఎర్రబోయిన మల్లయ్య, బుచ్చాల రాజు, గోమారి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వినియోగదారుల చైతన్య వారోత్సవాలు





**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** ప్రపంచ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా స్థాయిలో అవగాహన చైతన్య వారోత్సవాలు జిల్లా సమాచార కేంద్రం కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు 12 మార్చి 2025 రోజున నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్లో మరియు మదర్స్ ల్యాండ్ స్కూల్లలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు , కాంతారావు, రమేష్ ల అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర వినియోగదారుల సంఘాల ఉపాధ్యక్షులు డాక్టర్ ఠాకూర్ రతన్ సింగ్ మాట్లాడుతూ వినియోగదారులకు 2019 వినియోగదారుల రక్షణ చట్టం బ్రహ్మాస్త్రం లాగా ఉపయోగపడుతున్నదనీ అన్నారు. డబ్బులు చెల్లించి వస్తువు గాని సేవలు గాని పొందిన తర్వాత అసౌకర్యాలు గాని మోసాలు గాని నకిలీలు గాని కల్తీలుగాని ఉన్నట్లు గుర్తించిన తర్వాత కొన్న బిల్లు ఉంటే జిల్లా వినియోగదారుల కోర్టులో వినియోగదారులు ఐదు లక్షల లోపు వరకు వస్తువులు లేదా సేవలపై ఒక్క పైసా ఖర్చు లేకుండా కేసు వేసి 90 నుండి 150 రోజులలో నష్టపరిహారం పొందవచ్చు అని అన్నారు. భారతదేశంలో ఏ వస్తువైనా ఎక్కడనైనా కొన్నప్పటికీ మనం ఉన్నచోటనే కన్స్యుమర్ కోర్టులో కేసు వేసుకునే అవకాశం మరియు ఆన్లైన్ లోనే దరఖాస్తు చేసుకుని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులకు హాజరు అయ్యి పరిష్కారము పరిహారము పొందే అవకాశం ఉంది అన్నారు. వాట్సప్ నెంబరు 880000 1915 నెంబర్ ద్వారా కూడా మన దరఖాస్తును ఫిర్యాదు చేసినచో వెంటనే పరిష్కార మార్గం ఉంటుందన్నారు.తర్వాత జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ మాట్లాడుతూ పక్కదారి పట్టించే అసత్యపు ప్రకటనలు సెలబ్రిటీలు గాని అమ్మకం దారులు గాని ఉత్పత్తిదారులు గాని చేసినట్లు రుజువులు ఉన్నచో వారందరికీ మొదటిసారి 10 లక్షల జరిమానా రెండు సంవత్సరాల జైలు రెండవసారి తిరిగి అదే తప్పు చేస్తే 50 లక్షల జరిమానా 5 సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందని అన్నారు. పరిష్కారం కోర్టు ద్వారా వద్దని అనుకుంటే ఇరు పార్టీల ఇష్టంతో మధ్యవర్తుల ద్వారా కూడా పరిష్కారం చేసుకునే అవకాశం కన్జ్యూమర్ కోర్టు కల్పిస్తుందని అన్నారు. ఒక్క రూపాయి టాబ్లెట్ మందుతో అయినా ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ జరిగినా గాని ప్రమాదము గాని రియాక్షన్స్ గాని జరిగినచో వస్తువు ధర మరియు మానసిక వేదనకు, కోర్టు ఖర్చులు మరియు వడ్డీతో సహా నష్టపరిహారం మొత్తం పొందవచ్చు అన్నారు. తర్వాత జిల్లా వినియోగదారుల విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగిని సారంగం మాట్లాడుతూ ఏ వస్తువు ఐనా కొన్నప్పుడు సేవలు గాని పొందేటప్పుడు తప్పనిసరిగా బిల్లు అడిగి తీసుకోవాలన్నారు. కన్జ్యూమర్ కోర్టు వినియోగదారుల రక్షణ హక్కుల గురించి గానీ ఫిర్యాదులు చేయుటకు గాని టోల్ ఫ్రీ నెంబర్స్ 1800 42500333, 1800114000,1915 లకు గాని ఉచితంగా ఫోన్ చేసి సలహాలు గాని రక్షణ గాని ఫిర్యాదులు గాని చేసుకోవచ్చు అన్నారు.స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ మన భారతదేశంలో 1986 డిసెంబర్ 24నుండిమరియు ప్రపంచ వినియోగదారుల దినోత్సవం 1962 మార్చి 15 నుండి వినియోగదారుల హక్కుల చట్టం అమలులోకి వచ్చాయన్నారు. ఈ చట్టాలను ప్రపంచ దేశాలు మరియు మన భారతదేశ ప్రజలందరూ ఉపయోగించుకొని వినియోగదారులందరూ రక్షణ పొందాలి అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో స్వామి కిరణ్ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# జోగిరెడ్డి మరణం సిపిఐ పార్టీ కి తీరని లోటు

- కమ్యూనిస్టు ఉద్యమాలకు ఊపిరి లుదిన గొప్ప నాయకుడు
- బడుగు బలహీన వర్గాలను ఐక్యం చేసి అనేక ఉద్యమాలు పోరాటాలు నడిపించిన ఘనత
- జీతగాళ్ల సంఘం ఏర్పాటు చేసి జీతాలు పెంచడంతో పోరాటాలు నడిపించిన యోధుడు
- పార్థివ దేహం పై పార్టీ జెండా కప్పి పూలమాల తో విప్లవ జోహార్లు నివాళులర్పించారు
- ఉద్యమాలు పోరాటాలను కొనియాడుతూ కీర్తించిన కమ్యూనిస్టులు

జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి బోలా గాని సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు కుసుమని హరిచంద్ర



**భువనగిరి ,మార్చ్ 12 తెలంగాణ సేన న్యూస్ :** సిపిఐ సీనియర్ నాయకుడు దొంతిరి జోగిరెడ్డి మరణం పార్టీకి తీరని లోటు అని జిల్లా పార్టీ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కుసుమని హరిచంద్రలు అన్నారు. మోటకొండూరు మండలం తేరాల స్వగ్రామంలో ,ఆయన భౌతిక కాయానికి పార్టీ జెండా కప్పి ,పూలమాలలు విప్లవ జోహార్లుతో అర్పిస్తూ నివాళులర్పించారు.గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం ఉదయము 5 గంటల ప్రాంతంలో కనుమూసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా బోలగాని మాట్లాడుతూ 4 ఎకరాల సీలింగ్ భూమిని, ఎస్సీ ,ఎస్టీ నిరుపేద ప్రజలకు పంపిణీ చేశారని అన్నారు. గ్రామంలో ఇండ్ల స్థలాల పంచరాయి, బంజర భూముల కొరకు ప్రాంత పేద రైతులను ,బడుగు బలహీన వర్గాలను ఐక్యం చేసి అనేక ఉద్యమాలు పోరాటాలు నడిపించిన గొప్ప నాయకుడని అన్నారు. కూలీలందరిని ఐక్యం చేసి కూలి సంఘాల నిర్మాణం చేయడంలో జీతగాళ్ల సంఘం ఏర్పాటు చేసి జీతాలు పెంచడంలో భూస్వాముల తో అనేక పోరాటాలు చేసిన గొప్ప నాయకుడని అని నాటి నుండి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలను పార్టీ నిర్మాణంలో ఒక క్రమశిక్షణ గల నాయకునిగా ఎదిగి ఈ ప్రాంత కమ్యూనిస్టు ఉద్యమాలకు ఊపిరిగా ఊపిరి లూదిన నాయకుడు అని కొనియాడారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు కొల్లూరు మల్లేష్ ,పడకండి సత్యనారాయణ ,ఏలే కృష్ణమూర్తి ,యమగాని గోపాల్, బత్తుల శ్రీనివాస్చారి, కుమారులు దొంతిరి కమలాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి ,ఎండి శంషాద్దీన్ ,బొంగు బిక్షం, గ్రామ శాఖ కార్యదర్శి నల్లబిక్షం, శనిగల భాగ్యమ్మ ,మెట్టు రామచంద్రారెడ్డి, చిన్నం శ్రీశైలం, జైపాల్ రెడ్డి, లోకనాథ్ రెడ్డి ,సిపిఐ నాయకులు నల్ల రాములు, పల్లె పవన్, పుల్లయ్య, చిన్నం శ్రీశైలం, మంత్రి కృష్ణమూర్తి, కసావు శ్రీను ,మంకల అంజయ్య, అన్నం చిన నర్సిరెడ్డి ,ఆంబోయ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భావితరాలకు ఆదర్శంగా నిలవాలి... డి.ఎస్.పి శివరాంరెడ్డి



**నల్లగొండ, మార్చి 12, తెలంగాణ సేన :** విద్యార్థులు భావితరాలకు ఆదర్శంగా నిలవాలని డిఎస్పి శివరాం రెడ్డి అన్నారు.బుధవారం నల్లగొండ మండలం పరిధిలోని దోమలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి చెడును తుంచేసి మంచి మార్గం వైపు పయనించాలని విద్యార్థులు భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ఆయన అన్నారు నేటి ప్రపంచంలో అనేక మాయాజాలం ఆన్లైన్ పేరుతో బెట్టింగ్ల పేరుతో మోసం చేస్తూ సమాజాన్ని పక్కల పట్టించే కేటుగాళ్లు మొదలయ్యారని అలాంటి బెట్టింగులు మాదకద్రవ్యాలకు చెడు వ్యసనాలకు విద్యార్థి దశ నుంచి దూరంగా ఉంటూ వాటిని నియంత్రించడంలో కూడా విద్యార్థుల పాత్ర ఏలకంగా ఉండాలని చదివే లక్ష్యంగా ఎంచుకుంటే గమ్యం చేరవచ్చని విద్యార్థులకు ఆయన సూచించారు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ 2021 నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం రాష్ట్ర స్థాయి విషయ నిపుణులచే రూపొందించబడిన మెటీరియల్ విద్యార్థులకు అందించడం సంతోషకరమని పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు ఈ సంవత్సరం 3000 మంది విద్యార్థులకు ఇంగ్లీష్ మ్యాథమెటిక్స్ సైన్స్ సబ్జెక్టులతో నల్లగొండ రంగారెడ్డి మేడ్చల్ హైదరాబాద్ మహబూబ్నగర్ జిల్లాలలో 50 పాఠశాలలో విద్యాభివృద్ధికి విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని ఈ సమాజంలో ఎవరిది వారు చూసుకొని కోట్ల రూపాయలు ఎలా సంపాదించాలి అనే పరుగు పందెం ఏ ఎవరు ఎటు పోతే నాకేంటి అనుకునే తరుణంలో జీవితంలో నేను విద్యార్థుల విజ్ఞానం కోసం ఏదో చేయాలని తనకు ఎలాంటి ఉద్యోగం లేకుండా ఆస్తిపాస్తులు లేకున్నా ఒక ఆశయంతో ఇలాంటి కార్యక్రమాలు చేయడం విద్యతో పాటు సామాజికపరమైన అంశాల పైన ఆటపాటల ద్వారా సమాజాన్నిచైతన్య పరచడం పాండురంగారావు ఆశయమని ఇలాంటి వారు అరుదుగా ఉంటారు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు భవిష్యత్తులో నిర్వహించే కార్యక్రమాలకు మా వంతు పూర్తి ప్రోత్సాహం ఉంటుందని విద్యార్థులు ఇట్టి మెటీరియల్ సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించి గ్రామానికి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు అనంతరం డిఎస్పి శివరాం రెడ్డి ఎస్సై సైదా బాబు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు చేతుల మీదుగా విద్యార్థులకు లాస్ మినిట్ రివిజన్ మెటీరియల్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో రూలర్ ఎస్ఐ సైదా బాబు ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్ము శ్రీనివాస్ కిరణ్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయం బైరి శంకర్

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ కు ఘన సన్మానం**



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బీజేపీ ఆధ్వర్యంలో బుదవారం ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరి శంకర్ ఈ సందర్భంగా బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో బైరి శంకర్ కు ఘన సన్మానం చేశారు అనంతరం బైరి శంకర్ మాట్లాడుతూ, బీజేపీ బలోపేతానికి నా వంతు సాయశక్తుల కృషి చేస్తానని బిజెపి శ్రేణులకు ఎల్లవేళల అండగా ఉంటానని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం అని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పై బీజేపీ జండా ఎగరవేయడం ఖాయమని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జశ్వంత్ రెడ్డి, నలగామ శ్రీనివాస్, వెంకట రమణ,రాంరెడ్డి ,మనోహర్ యాదవ్, పంజాల అశోక్ గౌడ్, మహేష్ ,అరవింద్, లక్ష్మణ్ గౌడ్, నాగు ముదిరాజ్,గర్నేపల్లి కృష్ణమూర్తి, గజ్వేల్ నియోజక వర్గం బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బైరి శంకర్‌ను సన్మానించిన బీనమైన ప్రభాకర్

**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో బీజేపీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడు బైరి శంకర్ కు పిడిచేడ్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు భినమైన ప్రభాకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో బూత్ అధ్యక్షులు కర్రే బాల కోటి, కర్ణాకర్, లక్ష్మి నారాయణ, బారు అరవింద్,బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఇస్తున్న రాయితీని ప్రజలు వినియోగించుకోవాలి

**సబ్ రిజిస్టర్ ఆఫీస్ ముందు ఫ్లెక్సీలతో ఎల్.ఆర్.ఎస్ పై అవగాహన కల్పిస్తున్న సబ్ రిజిస్టర్ రవీందర్ బాబు**



**తెలంగాణ సేన :** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్టర్ ఆఫీస్ ముందు ప్రభుత్వం ఇచ్చినటువంటి ఎల్.ఆర్.ఎస్ రాయితీని 25% వరకు తగ్గిస్తున్నట్టుగా ప్రభుత్వం ఇచ్చిన రాయితీని ప్రజలకు సబ్ రిజిస్టర్ ఆఫీస్ ముందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తూనటువంటి అధికారి సబ్ రిజిస్టర్ రవీందర్ బాబు సబ్ రిజిస్టర్ మాట్లాడుతూ ఈ నెల మార్చి31 వరకు ప్రభుత్వ 25% రుసుము రాయితీ కల్పించడం జరిగింది.లేఔట్ లేకుండా కొన్ని ప్లాట్లు అమ్మి ఇంకా మిగిలిన ప్లాట్లు అమ్ముకోకపోని 2020 లో ఎవరైతే ఎల్.ఆర్.ఎస్ అప్లై చేశారో వారు ఇప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకునే ముందు ఎల్.ఆర్.ఎస్ కట్టి 25% రాయితీ కూడా పొందే అవకాశం ఉంది. కాబట్టి ఇట్టి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొగలరు. దీనివల్ల ప్రజలు బ్యాంకు లోను సదుపాయం కూడా పొందే అవకాశం ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం ఇచ్చిన 25% రాయితీని పొంద్ది ఎల్.ఆర్. ఎస్ కట్టుకోగలరు. ప్రజలకు సబ్ రిజిస్టర్ కోరడం జరిగింది.ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి,అందరూ,ఉపయోగించుకోగలరని మహబూబాబాద్ జిల్లా వాసులకు సబ్ రిజిస్టర్ గా తెలియచేయడం జరుగుతుంది.

# తెలంగాణ పాలిటెక్నిక్ లెక్చరర్స్ ఫార్మసీలో స్టేట్ మొదటి ర్యాంకు సాధించిన డాక్టరు పల్లేరుల ప్రణీత

**నియామక పత్రం అందజేసిన టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన**

**ప్రజా ప్రభుత్వంలో కొలువుల పండగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో నియామక పత్రాలు అందజేత**



**మహబూబాబాద్ ,తెలంగాణ సేన :** చిన్నగూడూర్ మండల కేంద్రానికి చెందిన డాక్టర్ పల్లేర్ల ప్రణీత ( డాక్టర్ మోడెం రవి) గవర్నమెంట్ కొలువులైన పాలిటెక్నిక్ లెక్చరర్స్ ఫార్మసీలో తెలంగాణ లోమొదటి ర్యాంక్ సాధించిన ప్రణీత కు మంగళవారం నాడు రవీంద్ర భారతి లో జరిగిన కార్యక్రమంలో వరంగల్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఉమెన్స్ కాలేజీలో ఫార్మసీ లెక్చరర్ ఉద్యోగ నియామకం జరిగింది ప్రజా ప్రభుత్వంలో కొలువుల జాతర పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా విద్యాశాఖలో ఉద్యోగ నియామక పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టెక్నికల్ బోర్డ్ కమిషనర్ దేవసేన మరియు ఎస్ బి టీ ఇ టీ సెక్రటరీ పుల్లయ్య తెలంగాణలో వివిధ జిల్లాలకు చెందిన పాలిటెక్నిక్ లెక్చరర్ ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరిగింది చిన్న గూడూరు వాస్తవ్యురాలు అయినందున చిన్నగూడూరు ప్రజలు కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

# గ్రూపు పరీక్షల ఫలితాలలో ఎస్సివర్గీకరణరిజర్వేషన్ బిల్లు అమలు చేయాలి

**అందే రవి మాదిగ**





**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఎం ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ పాత గ్రౌండ్ లో నిరసన దీక్షలు రెండవ రోజు చేరుకోవడం జరిగింది.దీక్షలకు సభ అధ్యక్షులు దళిత రత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు నిర్వహించగా ముఖ్య అతిధులు ప్రజా దండోరా జాతీయ అధ్యక్షుడు అందే రవి మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్ మాదిగ రెండవ రోజు నిరసన దీక్షల కార్యక్రమాన్ని నిర్దేశించి మాట్లాడుతూ. గ్రూప్ పరీక్షల ఫలితాలను లలో ఎస్సీ వర్గీకరణ బిల్లును అమలు చేయాలి వీటిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్న ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్ఎఫ్ విద్యార్థులు శాంతియుత రిలే నిరాహార దీక్షలు చేస్తుండగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం మేము తీవ్రంగా ఖండిస్తున్నాం ప్రజా ఉద్యమాలుగా 30 సంవత్సరాలుగా పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో సామాజిక ఉద్యమం సమాన పంపిణీ దిశగా జరుగుతుండగా అసెంబ్లీలో వర్గీకరణ బిల్లు తక్షణమే అమలు చేసి ఇటీవల వెలువడిన గ్రూప్ 1 2 3 ఫలితాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును అమలు చేయాలని నిరాహార దీక్ష నుండి ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం. కార్యక్రమాల్లో పాల్గొన్న ఉద్యమ ప్రతినిధులు చింతామసిద్ధి మాదిగ ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు. దామెర సుధాకర్ డిపి డిపిఎస్ డివిజన్ నాయకులు. రాజు ఉప్పన్న యాకయ్య సంజీవ కుమార్ సుజాత స్వప్న మంజుల నిర్మల చారి తదితరులు పాల్గొన్నారు.సామాజిక ఉద్యమ వందనాలతో దళితర త్న కళ్ళపెల్లి ప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి మహాజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు.

# చలో పిఠాపురం




**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** మార్చి14 జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభ "చలో పిఠాపురం" పోస్టర్ ని ఆవిష్కరించిన నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ మేరుగు శివకోటి యాదవ్.ఈ నెల మార్చి 14న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం "శ్రీ పవన్ కళ్యాణ్" ఈసారి అఖండ విజయోత్సాహంలో పిఠాపురంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు నర్సంపేట నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులులందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జనసేన నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మేరుగు శివకోటి యాదవ్" నర్సంపేటలోని ఆ పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతల సమక్షంలో "చలో పిఠాపురం సభ" పోస్టర్ ఆవిష్కరణ చేసి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు ఓర్సు రాజేందర్,బొబ్బ పృధ్వీరాజ్,షేక్ హుస్సేన్, కొలువుల కార్తీక్,మాదారపు కృష్ణ,పోశాల కార్తీక్, టేకుల రవి,జనసైనికులు రాజశేఖర్, భార్గవ్,వంశీ,శశి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
గురువారం 13 - 03 - 2025

# స్త్రీ శరీరాలను తినే ఆదివాసులు తినకుండా మిగిలిపోయే అవయవం



చనిపోయిన తమ బంధువుల మృతదేహాలను తినే అలవాటు ఉన్న ఓ తెగ గురించి ఆసక్తికరమైన సమాచారం వెల్లడైంది. పండ్ల చెట్ల మధ్య ఒక వ్యాధి వ్యాపిస్తుంది. 1950వ దశకంలో, పాపువా న్యూ గినియాలోని ఒకపా ప్రాంతంలో నివసిస్తున్న ఫోర్ గిరిజన మహిళల్లో నాడీ వ్యవస్థ వ్యాధి కురు విస్తృతంగా వ్యాపించింది. ఈ వ్యాధిపై అధ్యయనం చేసేందుకు వెళ్లిన షిర్లీ లిండెన్‌బామ్ అనే పరిశోధకుడు.. చనిపోయిన వారి మృతదేహాలను ఏం చేశారని గిరిజనులను అడిగారు. దానికి వారు చనిపోయిన వారి మృతదేహాలను మేమే తింటామని చెప్పారు. చనిపోయిన వారి స్త్రీ బంధువుల మృతదేహాలను తినడం ముందరి గిరిజన స్త్రీలలో చనిపోయినవారిని గౌరవించే చర్యగా పరిగణించబడుతుంది. మగవాళ్ళు మనుషులను తినరు! ఈ ఫోర్ మహిళలు గాల్ బ్లాడర్ మినహా మిగిలిన అన్ని అవయవాలను తింటారు. పిత్తాశయం చాలా చేదుగా ఉంటుంది కాబట్టి, వారు దానిని వదిలివేస్తారు. ఈ విధంగా, పరిశోధకుడు షిర్లీ లిండెన్‌బామ్, కురు అనే నాడీ వ్యవస్థ వ్యాధి, చనిపోయినవారిలో కొంతమంది సోకిన మెదడులను తినడం ద్వారా ఫోర్ ప్రజలకు వ్యాపిస్తుందని కనుగొన్నారు. కానీ తోటి మనుషులను తినే ఈ ఆనవాయితీకి 1960ల్లోనే స్వస్తి పలకడం గమనార్హం.


## భూమి లోపల బయటపడ్డ 4 వేల ఏళ్ల నాటి రహస్యం...!

గ్రీస్‌లోని ఓ దీవిలో విమానాశ్రయానికి సన్నాహాలు జరుగుతున్నాయి. పునాది కోసం భూమిని తవ్వగా, భూగర్భంలో ఉన్న వింత నిర్మాణాన్ని చూసి ఒక్కసారిగా షాక్ తిన్నారు. ఈ కట్టడాన్ని పరిశోధించగా అది 4వేల సంవత్సరాల నాటి కట్టడమని తేలింది. ఇది ప్రాచీన గ్రీకు నాగరికత రహస్యాలను ఛేదిస్తుందని పరిశోధకులు ఆశిస్తున్నప్పటికీ, అది దేనికి వినియో గించారనే దానిపై వారు అయోమయంలో ఉన్నారు. జెయింట్ వీల్ లాగా కనిపించే ఈ నిర్మాణం క్రీస్తుపూర్వం 1700,2000,మధ్య ఉపయోగించబడిన మినోవాన్ నాగరికత నాటిదని పరిశోధకులు భావిస్తున్నారు. ఎందుకంటే క్రీట్‌లోని స్మారక రాజభవనం కూడా అదే కాలంలో నిర్మించబడింది. అందువల్ల, మినోవాన్ నాగరికతతో సంబంధం ఉన్న గతంలో కనుగొనబడిన నిర్మాణాల మాదిరిగానే ఈ నిర్మాణం యొక్క పనితీరు ఏమిటో శాస్త్రవేత్తలు పరిశోధన కొనసాగిస్తున్నారు. పెద్ద చక్రంలా కనిపించే ఈ నిర్మాణం మొత్తం 19,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. గ్రీక్ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రకారం, నిర్మాణం 157 అడుగుల వ్యాసం మరియు మినోవాన్ సమాధులను పోలి ఉంటుంది. ఎందుకంటే ఇటీవల కనుగొనబడిన ఈ నిర్మాణం దగ్గర పురాతన జంతువుల ఎముకలు మరియు అవశేషాలు కనుగొనబడ్డాయి. అందువల్ల, పురాతన కాలంలో ఈ ప్రదేశంలో వివిధ ఆచారాలు నిర్వహించబడతాయని నమ్ముతారు. అందువల్ల ప్రస్తుతం పురావస్తు శాఖ అధికారులు పరిశోధనలు ప్రారంభించడంతో విమానాశ్రయం పనులు నిలిచిపోయే అవకాశం ఉందని చెబుతున్నారు.



## రోబో' ఆత్మహత్య.. యావత్ ప్రపంచం నివ్వెరపోయే న్యూస్

హైదరాబాద్ : జీవితంలో కష్టాలను ఎదుర్కోలేక కొందరు మనుషులు ఆత్మహత్య హత్యలు చేసుకుంటారని తెలుసు.. కానీ మర మనిషి 'ఆత్మహత్య' చేసుకోవడం గురించి మీరెప్పుడైనా విన్నారా? ఇదేం విచిత్రం అని ఆశ్చర్యపోతున్నారా? మీరే కాదు.. యావత్ ప్రపంచమే నివ్వెరపోతోంది. ప్రపంచంలోనే తొలిసారిగా దక్షిణ కొరియాలో ఒక రోబో ఇటీవల 'ఆత్మహత్య' చేసుకుంది. గుమీ నగరంలోని సిటీ హాల్ ఆఫీసులో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్న ఒక రోబో ఉద్దేశ పూర్వకంగానే రెండు మీటర్ల పొడవున్న మెట్ల మీద నుంచి దూకింది. ఏమాత్రం కదలికలు లేని స్థితిలో దాన్ని గుర్తించారు. తనను తాను అంతం చేసుకొనే ముందు రోబో విచిత్రంగా ప్రవర్తించిందని.. ఒకేచోట అదేపనిగా గుండ్రంగా తిరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. అధిక పనిభారం లేదా యంత్రంలో సాంకేతిక లోపం వల్ల ఇలా జరిగి ఉండొచ్చని నిపుణులు అను మానిస్తున్నారు. ఈ ఘటనను దేశంలోనే తొలి రోబో ఆత్మహత్యగా స్థానిక మీడియాతోపాటు నెటిజన్లు అభివర్ణిస్తున్నారు. అయితే ఈ ఘటనను 'ఆత్మహత్య'గా పేర్కొనడం నమ్మశక్యంగా అనిపించడం లేదు. ఎందుకంటే.. రోబోలు భావోద్వేగాలకు గురయ్యే లేదా తనను తాను అంతం చేసుకొనే సామర్థ్యం ఉండనందున ఇది ఎలా జరిగి ఉండొచ్చన్న ప్రశ్నలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. రోబో కదలికలకు దోహదపడే నేవిగేషన్ లో లోపాలు, సెన్సార్ల వైఫల్యం, ప్రోగ్రామింగ్ లో బగ్ వల్ల రోబో ఇలా విచిత్రంగా ప్రవర్తించి ఉండొచ్చన్న చర్చ నడుస్తోంది.



## డీఎడ్ అభ్యర్థులకే ఎస్జీటీ పోస్టులు

నోటిఫికేషన్ జారీ.. ఆగస్టు 5 నుంచి 20 వరకు పరీక్షలు.. 30న ఫలితాలు

అమరావతి: సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులను డీఈడీ అభ్యర్థులకే ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. సోమవారం జారీచేసిన టెట్ నోటిఫికేషన్‌లో ఈ విషయాన్ని స్పష్టంచేసింది. గత ప్రభుత్వం ఎస్జీటీ పోస్టులకు అర్హత విషయంలో పదే పదే నిర్ణయాన్ని మార్చుకుంది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బీఈడీ చదివిన వారు స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని నోటిఫికేషన్‌లో స్పష్టంచేసింది. ఈనెల 3 నుంచి 16 వరకు ఫీజు చెల్లించే గడువుగా పేర్కొంది. 4 నుంచి 17లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని, 16 నుంచి ఆర్‌లైన్‌లో మాక్ టెస్ట్‌లు అందుబాటులో ఉంటాయని తెలిపింది. 25 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, పరీక్షలు ఆగస్టు 5 నుంచి 20వ తేదీ వరకు రోజూ రెండు సెషన్లలో జరుగుతాయని పేర్కొంది. ఒక్కో కేటగిరీ పరీక్షలు ముగిసిన తర్వాత 10 నుంచి ప్రాథమిక కీ విడుదలవుతుందని, 11 నుంచి 21 వరకు అభ్యర్థులు అభ్యంతరాలు తెలపవచ్చని వివరించింది. 25న తుది కీ విడుదల చేసి, 30న ఫలితాలు విడుదల చేస్తామని నోటిఫికేషన్‌లో స్పష్టంచేసింది. తాజా నిర్ణయం ప్రకారం ఎస్జీటీ పోస్టులకు పరీక్షలు జరిగే పేపర్-1ఏకు డీఈడీ అర్హత కలిగినవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.



# ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ

**శాలిగౌరారం,తెలంగాణ సేన :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టం వచ్చేంత వరకు ఎలాంటి పరీక్ష ఫలితాలను విడుదల చేయద్దని ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలంలో ఎమ్మార్పిఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉమ్మడి నల్లగొండ జిల్లా కో-ఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ ప్రారంభించారు.అనంతరం ఈ దీక్షలో బోడ సునీల్ మాదిగ మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు 01న సుప్రీంకోర్టు వర్గీకరణ రాష్టాలు చేసుకునే అవకాశం ఉందని చెంపిన వెంటనే నిండు అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి వర్గీకరణ అమలు చేయకుండా మాదిగలను మోసం చేస్తున్నాడని ఆరోపించారు.డా. జస్టిస్ షమిమ్ అక్తర్ కమిషన్ లో లోపాలను సవరణ చేసి తెలంగాణ రాష్టంలో మాదిగలు ముప్పై రెండు లక్షలకుపై ఉన్న మాదిగలకు రావాల్సింది 11./. శాంతం కానీ 9./.నిర్ణయించి మాదిగలను తక్కువ జనాభా చూపెడుతూ మాకు రావాల్సిన వాటాను మాల కులాన్నికి దొచిపెడుతుందన్నారు.ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేయక ముందే గ్రూపు1,గ్రూపు2,గ్రూపు3లతో పాటు ఇతర అన్ని ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్న ప్రభుత్వం వాటిని వెంటనే వాయిదా వేయాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ మండల ఇంచార్జీ కారుపాటి అంబేద్కర్ మాదిగ ఎమ్మార్పిఎస్ మండల నాయకులు బట్ట శ్రీను,బట్ట సైదులు, బాకీ వెంకన్న, మాగీ నాగయ్య,బొడ్డు నాగరాజు, దుపెల్లి అశోక్, వేముల శ్రీకాంత్, తోటకూరి సతీష్, బట్ట తిరుమలేష్, బట్ట రఘు,తాటిపాముల జనర్దన్, జింక మధు, గద్దల నగేష్, బట్ట కిరణ్, బట్ట గణేష్, బట్ట అనిల్, బట్ట నరసింహ, ఈదుల నాగేష్, ఉడుగు నరేష్, మాగి వెంకటేష్, పెండెల ప్రశాంత్ మాదిగలు తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణగిరిలో అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదహద్మార్చన



**భువనగిరి ,మార్చ్ 12 తెలంగాణ సేన న్యూస్ :** నూట ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో, స్వర్ణ గిరి దేవాలయంలో ని శ్రీ వెంకటేశ్వర స్వామివారికి అష్టోత్తర శతనామాల తో అష్టదళ పాద పద్మార్చన బుధవారం ఘనంగా నిర్వహించారు.స్వామి నిత్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపించారు.అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది.సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది.వేకువ జామున స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్ధము ను బంగారు బావి నుండి తీసుకువచ్చారు.ఉదయం 7 గంటలకు మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.ఈరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు.భక్తులు స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశు లైనారు.ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో,పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీవారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు.

## విద్యార్థులకు క్షేత్ర పర్యటనపై వివరించిన అధ్యాపకులు




**ఏటూరునాగారం : తెలంగాణ సేన న్యూస్ :** తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం నందు గణితశాస్త్ర విభాగము, భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఎంపీసీఎస్ రెండవ సంవత్సరం మరియు మూడవ సంవత్సరం చదువుతున్నటువంటి విద్యార్థులని క్షేత్ర పర్యటన లో భాగంగా దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌస్ దగ్గరికి తీసుకువెళ్లడం జరిగింది . దేవాదుల ప్రాజెక్టు యొక్క ప్రాముఖ్యతను అక్కడ ఉన్నటువంటి గైడ్ సాయి సవివరంగా విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు 4 గోడల మధ్య చదవడం కాకుండా ఇటువంటి పర్యటనలకు వెళ్ళినప్పుడు వారు స్వయంగా తెలుసుకుంటారని వారిలో సృజనాత్మక ఆలోచన శక్తి పెంపొందించాలని ఈ క్షేత్ర పర్యటన యొక్క ఉద్దేశం. అనంతరం సమ్మక్క సారలమ్మ బ్యారేజ్నే కూడా సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సౌజన్య ( గణిత శాస్త్రం) మరియు దుర్గ భవాని ( భౌతిక శాస్త్రం) విభాగ అధ్యాపకులు మరియు ఎంపీసీఎస్ విద్యార్థులందరూ పాల్గొన్నారు.

## ప్రజాసేవకై స్ట్రెంత్ ఫౌండేషన్ నిర్మాణం

స్ట్రెంత్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ యర్ర నరేష్

**రామన్నపేట 12,తెలంగాణ సేన :** ప్రజా సేవకై స్ట్రెంత్ ఫౌండేషన్ ను నిర్మితమైందని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యర్ర నరేష్ అన్నారు. బుధవారం హైదరాబాద్ లో యూసుఫ్ గూడా ఫస్ట్ బెటాలియన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ నోముల నర్సయ్య కార్యాలయం లో స్ట్రెంత్ ఫౌండేషన్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్ట్రెంత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు యర్ర నరేష్ మాట్లాడుతూ నిస్సహాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సేవ చేయాలన్న తపనతో స్ట్రెంత్ ఫౌండేషన్ ని స్థాపించడం జరిగిందన్నారు. సేవ చేయడానికి తమ సంస్థ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందన్నారు. శోభనాద్రిపురం చుట్టు పక్కల ప్రాంతంలోని విద్యార్థులకు, నిరుపేదలకు అన్ని విధాలుగా అండగా నిలవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్ట్రెంత్ ఫౌండేషన్ జాయింట్ సెక్రెటరీ జంగిలి నాగరాజు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి

చక్కగా చదువుకొని ఉన్నత విలువలతో లక్ష్యాలను సాధించాలి

పోస్ట్ మెట్రిక్ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ

కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి , మార్చ్ 12 తెలంగాణ సేన న్యూస్ :** మెనూ ప్రకారం ఆహారం అందించాలని, నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ హనుమంత రావు హెచ్చరించారు.బుధవారం భువనగిరి ఎస్టీ పోస్ట్ మెట్రిక్ వసతిగృహాన్ని అకస్మిక తనిఖీ చేశారు.మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థిని ల తో అడిగి అందుకు సంతృప్తికరంగా ఉందని చెప్పడంతో ఆనందం వ్యక్తం చేశారు. వంట సామాగ్రిని పరిశీలించి వంట గదిని శుభ్రంగా ఉంచుకోవని సూచించారు.విద్యార్థులతో మమేకమై మాట్లాడి, వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి, చక్కగా చదువుకొని ఉన్నత విలువలతో తమ లక్ష్యాలను సాధించాలని తెలిపారు.హాస్టల్ లో కొన్ని పోటీ పరీక్షల చదువుకోవడానికి విద్యార్థినిల కు సంబంధించిన పుస్తకాలు అందించారు.లైబ్రరీ నిర్వాహకులు గా చంద్రిక , నందిని , సోనీక నియమించిన విద్యార్థినిలు ఇంగ్లీష్ టు తెలుగు డిక్షనరీ 100 మంది విద్యార్థినిల కు కలెక్టర్ స్వయంగా అందజేశారు.ప్రతిరోజూ 5 వర్డ్స్ చదివి గుర్తు ఉంచుకోవాలని వారంలో తిరిగి వస్తానని క్విజ్ పోటీ నిర్వహించినట్లు తెలిపారు.జిల్లాలో ఏ హాస్టల్ లో అయినా మెనూ పాటించక పోయినా, నాణ్యమైన శుచికరమైన భోజనాని పెట్టక పోయినా సంబంధిత అధికారుల పై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గొతికోయగూడెంలో ప్రజలకు అవగాహనా సదస్సు



**ఏటూరునాగారం : తెలంగాణ సేన న్యూస్ :** ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రం లోని కొండయి గ్రామ ప్రజలకు వేసవిలో అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి హెచ్ ప్రణీత్ కుమార్ అన్నారు. ఎండా కాలంలో వడదెబ్బ తగలకుండా ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. గొత్తికొయ గూడెంలో ఉన్న గర్భిణీలు, బాలింతలు పరీక్షలు నిర్వహించి మందులు మరియు ప్యాకెట్ ఇవ్వడం జరిగింది. రాబోయే రోజుల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని గర్భిణీ స్త్రీ లు అవసరం అయితే తప్ప బయట తిరగకూడదని సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సమ్మక్క, ఆశలు లక్ష్మి, జ్యోతి పాలుగొన్నారు.

## ప్రతిరోజు రాగి జావా తాగితే ఇన్ని ప్రయోజనాలా..!



కొద్దీ సంవత్సరాలుగా అనేక మంది సాంప్రదాయ కాఫీకి బదులుగా ఆరోగ్య ప్రయోజనాల ప్రత్యామ్నాయంగా రాగి జావా బాగా ప్రజాదరణ పొందింది. ఈ రాగి జావా గొప్ప రుచిని, రాగి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో మిళితం చేస్తుంది. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే శక్తివంతమైన డ్రింక్ గా మారుతుంది. రాగి జావా మన ఆరోగ్యాన్ని ఎలా మెరుగుపరుస్తుందో ఓ సారి చూద్దాం.

**యాంటీ ఆక్సిడెంట్ గుణాలు......**

రాగి జావాలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్ ను ఎదుర్కోవడంలో సహాయపడతాయి. ఫ్రీ రాడికల్స్ అనేవి అస్థిర అణువులు. ఇవి కణాలకు నష్టం కలిగిస్తాయి. అంతేకాకుండా క్యాన్సర్, గుండె జబ్బులు, వృద్ధాప్యంతో సహా వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు దోహదం చేస్తాయి. రాగి జావాను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా, మీరు మీ కణాలను దెబ్బతినకుండా రక్షించుకోవచ్చు. దాంతో మనం దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

**యాంటీ ఇన్ఫ్లమేటరీ ఎఫెక్ట్స్...**

వాపు అనేది గాయం కలిగినప్పుడు శరీరం యొక్క సహజ ప్రతిస్పందన. కానీ., దీర్ఘకాలిక వాపు ఆర్థరైటిస్, డయాబెటిస్, గుండె జబ్బులు వంటి అనేక ఆరోగ్య సమస్యలకు ఇది దారితీస్తుంది. రాగి జావాలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించడానికి, మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్స హించడానికి ఎంతగానో సహాయపడతాయి. రాగి జావాను క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా.. మీరు తాపజనక పరిస్థితులను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని తగ్గించవచ్చు.


**మెదడు పనితీరు మెరుగుపడింది...**

రాగి జావాలోని కెఫిన్ కంటెంట్ జ్ఞాపకశక్తి, దృష్టి, మానసిక స్థితితో సహా అభిజ్ఞా పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. కెఫిన్ ఒక ఉద్దీపనకారిగా పనిచేస్తుంది. ఇది అప్రమత్తత, ఏకాగ్రతను పెంచుతుంది. రోజంతా దృష్టి కేంద్రీకరించడం,ఉత్పాదకతను సులభతరం చేస్తుంది. అదనంగా, రాగి జావాలోని యాంటీ ఆక్సిడెంట్లు మెదడును వయస్సు సంబంధిత క్షీణత నుండి రక్షించడంలో కూడా పాత్ర పోషిస్తాయి. ఇది అల్జీమర్స్ వంటి న్యూరో డెజెనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది...**

రాగి ఒక ముఖ్యమైన ఆరోగ్యకరమైన ఖనిజం. ఇది రోగనిరోధక పనితీరులో కీలక పాత్ర పోషిస్తుంది. రాగి జావా తాగడం ద్వారా.. మీరు మీ శరీర రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇవ్వడానికి, అంటువ్యాధులు, అనారోగ్యాల నుండి మీ రక్షణను బలోపేతం చేయడానికి ఎంతగానో సహాయపడవచ్చు. రాగి యాంట ీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉందని తేలింది. ఇది హానికరమైన బ్యాక్టీరియా, వైరస్లతో పోరాడడంలో శక్తివంతమైన మిత్రదేశంగా మారింది. మీ దినచర్యలో రాగి జావాను చేర్చడం ద్వారా, మీరు మీ రోగనిరోధక వ్యవస్థకు చాలా అవసరమైన ప్రోత్సాహాన్ని ఇవ్వవచ్చు.

## బ్యాంకు నుంచి రుణం తీసుకోవాలంటే ఎంత సిబిల్ స్కోర్ ఉండాలి..?




లోన్ తీసుకోవడానికి సిబిల్ స్కోర్ చాలా అవసరం.. ఇది తక్కువగా ఉండే బ్యాంకులు అస్సలు లోన్ ఇవ్వవు.. ఒకవేళ ఇచ్చినా చాలా ఎక్కువ ఇంట్రస్ట్‌కు ఇస్తాయి.. అసలు బ్యాంకు నుండి రుణం పొందాలంటే ఎంత సిబిల్ ఉండాలి..? CIBIL స్కోర్ లేదా క్రెడిట్ స్కోర్ అనేది రుణం పొందాలా వద్దా అనే విషయాన్ని నిర్ణయించే ముఖ్యమైన అంశాలలో ఒకటి. మంచి క్రెడిట్ స్కోర్ అనేది ఆర్థిక స్థిరత్వానికి ప్రతిబింబం. తక్కువ %జ×దీ×ూ% స్కోర్ రుణం పొందడం కష్టతరం చేస్తుంది.

**CIBIL స్కోర్ ఎంత ఉండాలి..?**

క్రెడిట్ స్కోర్ అనేది 300 నుండి 900 వరకు ఉండే సంఖ్య. రుణగ్రహీత యొక్క క్రెడిట్ చరిత్ర, క్రెడిట్ కార్డులు లేదా తిరిగి చెల్లించే సామర్థ్యం వంటి వాటి ఆధారంగా ఒక వ్యక్తి యొక్క స్కోర్ 700 కంటే ఎక్కువ క్రెడిట్ స్కోర్‌గా పరిగణించబడుతుంది. రుణం కోసం దరఖాస్తు చేస్తున్నప్పుడు, బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలు ఒక వ్యక్తి యొక్క క్రెడిట్ స్కోర్‌ను వారి క్రెడిట్ యోగ్యతను అంచనా వేయడానికి ప్రాథమికంగా తనిఖీ చేస్తాయి. ఒక వ్యక్తి తన రుణ చెల్లింపులను డిఫాల్ట్ చేస్తే, అది అతని క్రెడిట్ స్కోర్‌ను కూడా ప్రభావితం చేస్తుంది.

**మంచి క్రెడిట్ స్కోర్ అంటే ఏమిటి?**

మంచి క్రెడిట్ స్కోర్ సాధారణంగా 720 మరియు 900 మధ్య ఉంటుంది. మంచి క్రెడిట్ స్కోర్‌ను కలిగి ఉండటం వలన వేగంగా రుణం పొందడం సులభం అవుతుంది. క్రెడిట్ స్కోర్ 600 కంటే తక్కువ ఉంటే రుణం పొందడం కష్టమవుతుంది. 600 - 699 మధ్య సిబిల్ స్కోరు చాలా అసమానమైనది. మంచి క్రెడిట్ స్కోర్ 700 - 799 మధ్య ఉంటుంది. అధిక క్రెడిట్ స్కోర్ ఇప్పటికీ ఆర్థిక స్థిరత్వాన్ని సూచిస్తుంది. క్రెడిట్ స్కోర్ మీరు సకాలంలో రుణాన్ని తిరిగి చెల్లిస్తారనడానికి సంకేతం. క్రెడిట్ కార్డుల వాడకం క్రెడిట్ స్కోర్‌పై తీవ్రంగా ప్రభావితం చూపిస్తుంది. మీ దగ్గర క్రెడిట్ కార్డు ఉండి వాడకపోయినా, లేదా అధికంగా వాడినా మీ సిబిల్ ప్రభావితం అవుతుంది.

## టీబీ డ్యాంకు భారీగా వరద ఆయకట్ట రైతన్నలో చిగురుస్తున్న ఆశలు



కర్ణాటక రాష్ట్రం హొస్పేట వద్దఉన్న టీబీడ్యాం

జలాశయానికి భారీగా వరద నీరువచ్చి చేరుతోంది. గాజునూరు జలాశయం నుంచి విడుదలచేస్తున్న నీరంతా తుంగభద్ర జలాశయానికి చేరుతోంది. సోమవారం నాటికి 6308 క్యూసెక్కులుగా ఉన్న ఇన్ ఫ్లో మంగళవారం నాటికి11854 క్యూసెక్కులకు పెరిగిందన్నారు. ప్రస్తుత డ్యామ్ లో 1633 అడుగులకు నీటిమట్టానికి గాను1584. 15 అడుగులకు నీరు చేరింది. హెచ్‌ఎల్సి ఆయకట్ట రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

## ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నీరు..లీటర్ ఇన్ని లక్షలా?

నీరు లేకుండా ప్రపంచం ఉండదని అందరికి తెలిసిన విషయమే.భూమిపై ఉన్న అన్ని జీవులకు నీరు చాలా ముఖ్యమైనది. మనుగడ, పెరుగుదలకు నీరు అవసరం.మానవ శరీరం దాదాపు 60% నీటితో నిండిఉంది. శరీరంలోని జీర్ణక్రియ, పోషకాలను అన్ని భాగాలకు రవాణా చేయడంలో నీర తోడ్పడుతుంది. హైడ్రేషన్ లేకుండా మనం ఏమీ చేయలేము. మన శరీరంలో నీటి శాతం కొద్దిగా తగ్గినా మన శరీరం అలసిపోతుంది. జీవరాశులకు అతీతంగా వ్యవసాయం, ఆరోగ్యం,పరిశ్రమలకు నీరు చాలా ముఖ్యమైనది. పంటలకు నీరందించేందుకు, పశువుల పెంపకానికి నీరు అవసరం. నీటిని వివిధ పారిశ్రామిక కార్యకలాపాలకు ఉపయోగిస్తారు. అందుకే నీరు ప్రతి మనిషి ప్రాథమిక హక్కు అని చెబుతున్నప్పటికీ నీరు నేడు మార్కెట్ లో విస్తారంగా వ్యాపించి ఉంది. ఈ సందర్భంలో, ప్రపంచం లోనే అత్యంత ఖరీదైన బాటిల్ వాటర్ జపాన్‌లోని ఫిలికో జ్యువెలరీ కంపెనీ వాటర్ బాటిల్ నుండి వచ్చింది. దీని ధర $ 1,390. అంటే భారతీయ పరిభాషలో లీటర్ వాటర్ బాటిల్ ధర రూ. 1,16,000. ఫిలికో జ్యువెలరీ కంపెనీ నీటిని వేరు చేసేది నీటి స్వచ్ఛత మాత్రమే కాదు, దాని విలాసవంతమైన ప్యాకేజింగ్ వల్ల చాలా మంది కొనుగోలు చేస్తారు. ముందుగా ఈ నీటిని గోబీ అనే ప్రదేశంలో ఉన్న సహజ నీటి బుగ్గ నుండి తీసుకుంటారు. ఇది సీసాలో అందంగా రూపొందించిన నాణ్యమైన సీసాలలో విక్రయిస్తారు. నీటి ధర ఎక్కువగా కనిపిస్తున్నప్పటికీ, చాలా మంది ఈ వాటర్ బాటిల్ విలాసానికి కొనుగోలు చేస్తారు.స్వచ్ఛమైన నీటిని పొందడం చాలా మందికి సవాలుగా మారింది. కానీ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, అటువంటి సంస్థల నుండి నీరు కూడా ప్రజలు వినియోగిస్తారు.



# సేవల్లోనే కాదు వార్తల్లోనూ ఫస్ట్ దటీజ్ రిలయన్స్ !

Reliance
Industries Limited

భారత బిలియనీర్ ముకేశ్ అంబానీ సారధ్యంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్.. ఆదాయం.. లాభాలు.. ఆ సంస్థకు ఉన్న మార్కెట్ విలువ గురించి తెలియిన వారుండరు. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీగా రిలయన్స్ ఇండస్ట్రీస్.. దేశంలోనే అతిపెద్ద కార్పొరేట్ సంస్థ. పెట్రోలియం ఉత్పత్తుల శుద్ధి మొదలు టెలికం.. రిటైల్.. సహా పలు రంగాల్లో సేవలందిస్తున్న సంస్థ రిలయన్స్ నిత్యం వార్తల్లో ఉంటుంది. ఈ ఏడాది కాలంలో న్యూస్ స్కోర్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచిందని వీజీకీ) నివేదిక పేర్కొంది. ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్, ఫైనాన్సియల్ కంపెనీల కంటే ఎక్కువగా వార్తల్లో రిలయన్స్ నిలిచిందని తెలిపింది.గత ఐదేండ్లుగా దేశీయ కార్పొరేట్ సంస్థల్లో అగ్రస్థానంలో కొనసాగుతున్నది. వీజీకే నివేదికలో రిలయన్స్‌కు 97.43 శాతం మార్కులు వచ్చాయి. మీడియాలో ఉన్న నాలుగు లక్షలకు పైగా కంపెనీలపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బిగ్ డేటా ఆధారంగా న్యూస్ స్కోరింగ్ నిర్ధారించారు. తర్వాతి స్థానాల్లో భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), హెచ్డీఎఫ్సీ బ్యాంక్, పేటీఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్, ఐసీఐసీఐ బ్యాంకు, జొమాటో, భారతీ ఎయిర్ టెల్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, టీసీఎస్, ఐటీసీ, అదానీ ఎంటర్ ప్రైజెస్ ఉన్నాయని వీజీకే వివరించింది.

## వృద్ధికి బీటలు రెండేండ్ల కనిష్ఠానికి జీడీపీ పతనం

**జూలై-సెప్టెంబర్‌లో 5.4 శాతమే, తయారీ, గనుల రంగాలు పేలవం**

దేశ ఆర్థిక వృద్ధిరేటు దాదాపు రెండేండ్ల కనిష్ఠానికి దిగజారింది. శుక్రవారం విడుదలైన జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్ఓ) వివరాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో జీడీపీ 5.4 శాతానికే పరిమితమైంది. 2022-23 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో 4.3 శాతంగా నమోదైంది. మళ్లీ ఆ దరిదాపుల్లో వృద్ధి గణాంకాలుండటం ఇప్పుడే. కాగా, తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో ఇది 6.7 శాతంగా ఉంటే.. గత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.1 శాతంగా ఉండటం గమనార్హం. దీంతో కాలం గడుస్తున్నకొద్దీ వృద్ధిరేటు అంతకంతకూ పడిపోతున్న సంకేతాలే కనిపిస్తున్నాయి.తయారీ, గనులు నిరాశాజనకం..తయారీ, గనుల రంగాల పనితీరు నిరాశాజనకంగా ఉన్నట్టు తాజా గణాంకాల్లో తేలింది. తయారీ రంగ కార్యకలాపాలు 2.2 శాతానికి, గనుల రంగంలో ఉత్పాదకతైతే 0.01 శాతానికి క్షీణించాయి. ఏడాది క్రితం ఇవి వరుసగా 14.3 శాతంగా, 11.1 శాతంగా ఉండటం విశేషం. రియల్టీ తదితర రంగాల్లో వృద్ధి పెరిగినా అది స్వల్పమే. ఇక వినియోగదారుల కొనుగోలు శక్తి సైతం పడిపోయినట్టు స్పష్టమవుతున్నది. ఈ ఏప్రిల్-జూన్‌లో 7.4 శాతంగా ఉంటే, జూలై-సెప్టెంబర్‌లో 6 శాతంగానే ఉన్నది. దేశ జీడీపీ బలంగా ఉండాలంటే మార్కెట్‌లో డిమాండ్ ముఖ్యం. కానీ వినిమయ శక్తి తగ్గిపోతే డిమాండ్ కూడా ఉండదు.బేస్ ఇయర్ మార్పు!జీడీపీ కంప్యూటేషన్ కోసం బేస్ ఇయర్‌ను 2022-23కు మార్చాలని కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు యోచిస్తున్నది. అంతా కుదిరితే 2026 ఫిబ్రవరి నుంచి ఇది అమల్లోకి రావచ్చంటున్నారు. బేస్ ఇయర్ మారితేనే దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి సంబంధించి కచ్చితమైన సమాచారం వస్తుందని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. కాగా, ప్రస్తుతం 2011-12 బేస్ ఇయర్‌గా ఉన్నది. ఈ సంవత్సరంలోని ధరల ఆధారంగానే వృద్ధిరేటును లెక్కిస్తున్నారు. గతంలో ఇది 2004-05గా ఉండేది. ఇదిలావుంటే వచ్చే జనవరి నుంచి నెలనెలా పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే అంచనాలుంటాయని కేంద్ర గణాంకాలు.

# డిజిటల్ అరెస్టు అంటే ఏంటి సైబర్ మోసగాళ్ల బారిన పడొద్దంటే ఏం చేయాలి



అర్జున్ ఫోన్ రింగ్ అయింది. చూస్తే ఓ ప్రముఖ కొరియర్ సర్వీసు. 'నేనేం ఆర్డర్ పెట్టలేదే!!!' అనుకుంటూనే ఫోన్ లిఫ్ట్ చేశాడు. అవతల వైపు వ్యక్తి చాలా ప్రొఫెషనల్‌గా 'నేను మాట్లాడుతున్నది అర్జున్‌తోనేనా?' అని అడిగాడు. 'అవును చెప్పండి' అన్నాడు అర్జున్. అవతలి వ్యక్తి 'మీ పేరు మీద ఓ పార్సిల్ వచ్చింది. కానీ, ఆ కొరియర్ అనుమానాస్పదంగా అనిపించింది. చూస్తే దాంట్లో డ్రగ్స్ ఉన్నాయ్? దీన్ని మేం తీవ్రంగా పరిగణిస్తున్నాం. మీరేదైనా చెప్పాలనుకుంటే పోలీసులతో మాట్లాడండి. మీ కాల్‌ని మేం పోలీసులకు ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాం' అన్నాడు. ఆ మాటలు వినగానే అర్జున్ ఒళ్లంతా చెమటలు పట్టాయి. అంతలోనే 'టూ టౌన్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రణ్‌వీర్‌ను మాట్లాడుతున్నా. మత్తు పదార్థాల స్మగ్లింగ్ నేరానికి పాల్పడినందుకు గానూ.. మీపై యాక్షన్ తీసుకుంటున్నాం' అన్న మాటలు వినిపించాయి. అర్జున్‌కి కాళ్ల కింద భూమి అదిరినట్టు అనిపించింది.రెండు నిమిషాలు మౌనంగా ఉండిపోయిన అర్జున్.. కాస్త తేరుకుని 'నాకేం తెలియదు..' బాగా బతిమాలుతున్నట్టుగా అన్నాడు. అవతలి వ్యక్తి ఇంకా గంభీరంగా.. 'ఈ అడ్రస్ నీదేగా?' అని.. టపటపా అడ్రస్ చదివాడు. 'మర్యాదగా నువ్వు మాతో సహకరిస్తే సరి! లేదంటే వెంటనే అరెస్ట్ చేయాల్సి ఉంటుంది' అన్నాడు. అర్జున్ బెంబేలెత్తిపోయాడు. కంగారులో అతని మాటలు తడబడసాగాయి. అర్జున్ భయపడుతున్నాడని అవతలి వ్యక్తికి అర్థమైంది. అతన్నుంచి తనకు కావాల్సిన వివరాలన్నీ అడగడం మొదలుపెట్టాడు. అన్నిటికీ సమాధానం చెబుతూ పోయాడు అర్జున్. 'మాతో ఇలా సహకరిస్తే.. ఈ కేసు నుంచి నిన్ను తప్పిస్తా! లేదంటే ఊచలు లెక్కపెట్టాల్సి వస్తుంది' అని కఠినంగా అన్నాడు. కస్టమ్స్ వాళ్లు వేసిన ఫైన్, కోర్టు ఫీజులు అంటూ రూ.10 లక్షలు డిమాండ్ చేశాడా వ్యక్తి. కంగారులో కేసు నుంచి బయటపడితే చాలు అనుకొని అడిగిన మొత్తం ట్రాన్స్‌ఫర్ చేశాడు అర్జున్. 'వెరీ గుడ్! నువ్వు సేఫ్. మళ్లీ కాల్ చేస్తాను' అని ఆ వ్యక్తి ఫోన్ పెట్టేశాడు. తర్వాత నో కాల్, నో కేస్! అర్జున్ అరెస్ట్ సంగతేంటని ఆరా తీస్తే.. 'డిజిటల్ అరెస్ట్ స్కామ్' అని తెలిసింది. ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న కొద్దీ.. సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. ఈ నేరాలలో డిజిటల్ అరెస్ట్ స్కామ్ ఒకటి. వీరి లక్ష్యం ఒకటే.. అయితే డబ్బు లేదంటే బాధితుల వ్యక్తిగత వివరాలు దోచుకోవడం. స్కామర్ల మాయమాటలు నమ్మితే.. మీ డిజిటల్ అరెస్ట్‌కు మీరే వారెంట్ ఇచ్చినట్టు అవుతుంది.బాధితుణ్ని రక్షిస్తామంటూనే.. అతని బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత వివరాలు తీసుకుంటారు. కొన్నిసార్లు బాధితుడి నుంచి వాళ్లు అడిగిన మొత్తాన్ని ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటారు. క్రిప్టోకరెన్సీ రూపంలోనూ వసూలు చేస్తారు.


### ఏంటీ డిజిటల్ అరెస్ట్

ఈ డిజిటల్ అరెస్ట్ దశల వారీగా సాగుతుంది. మొదటిది.. సంప్రదింపుల ఘట్టం ( బాధితుడికి కాల్ చేసి.. ఫెడెక్స్, డీహెచ్ఎల్.. వంటి ప్రముఖ కొరియర్ కంపెనీల నుంచి మాట్లాడుతున్నట్టు నమ్మిస్తారు. పార్సిల్‌లో అనుమానాస్పదమైనవి ఉన్నట్టు భయపెడతారు. ఈ కాల్స్ చాలావరకు ఆటోమేటెడ్‌వే ఉంటాయి. నంబర్స్ ప్రెస్ చేయడం ద్వారానే సంభాషణ సాగుతుంది. పోలీసులకు కాల్ ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాం అనడంతో మొదటి దశ ముగుస్తుంది. రెండోది భయపెట్టడం ఆందోళనలో ఉన్న బాధితుడిని ఓ నకిలీ పోలీసు భయపెడతాడు. స్మగ్లింగ్, నల్లడబ్బు లాంటి నేరాలతో లింక్ పెడతారు. బాధితుడి వివరాలు తెలుసుకుంటూ.. ఉచ్చు మరింత బిగిస్తారు. తర్వాత మూడో ఘట్టంలో బాధితుడిని మానసికంగా ఒత్తిడికి గురిచేస్తారు. తమకు సహకరించకపోతే అరెస్టు చేస్తామని బెదిరిస్తారు. కుటుంబసభ్యులు, స్నేహితులతో ఈ విషయం గురించి మాట్లాడవద్దని హెచ్చరించి వారిని ఒంటరిని చేస్తారు. ఆ తర్వాత చివరి ఘట్టమైన ఆర్థిక దోపిడీకి పాల్పడతారు. బాధితుణ్ని రక్షిస్తామంటూనే.. అతని బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత వివరాలు తీసుకుంటారు. కొన్నిసార్లు బాధితుడి నుంచి వాళ్లు అడిగిన మొత్తాన్ని ఆన్‌లైన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటారు. క్రిప్టోకరెన్సీ రూపంలోనూ వసూలు చేస్తారు.


**ఈ డిజిటల్ యుగంలో అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం. ఈ తరహా మోసానికి గురైతే, వెంటనే తగు చర్యలు తీసుకోండి.**

1. గుర్తు తెలియని వ్యక్తులు కాల్ చేస్తే వారిని గుడ్డిగా నమ్మొద్దు. పరిచయం లేని వ్యక్తులు మాట కలిపితే.. వెంటనే ఫోన్ కట్ చేయాలి. లేదంటే.. అవతలి వ్యక్తి పన్నిన ఉచ్చులో మీరు చిక్కుకునే ప్రమాదం ఉంది.
2. స్కామ్ కాల్ అనిపిస్తే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలి. అందుకు %ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీఐ.అఅ% సైబర్ పోర్టల్ ఉంది. అలాగే, 1930కి కాల్ చేయొచ్చు.
3. మీరేదైనా సైబర్ మోసాల్లో ఇరుక్కున్నారని అనుమానం వస్తే.. వెంటనే మీ బ్యాంకులను సంప్రదించండి. బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేయాల్సిందిగా కోరండి.
4. సోషల్ మీడియా అకౌంట్లను సురక్షితం చేసుకోండి. పాస్‌వర్డ్ ఎప్పటికప్పుడు మార్చడంతోపాటు, టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ ఎనేబుల్ చేసుకోండి.
5. నిజమైన పోలీసులు ఎప్పుడూ ఫోన్‌లో డబ్బులు, బ్యాంకు ఖాతాల సమాచారం అడగరు. అలా అడిగారంటే ఫేక్ అని గుర్తించండి.
6. మీ వ్యక్తిగత సమాచారాన్ని భద్రం చేసుకోండి. అందుకు తగిన సైబర్ సెక్యూరిటీ టూల్స్, టెక్నిక్స్ ఉపయోగించండి. దీంతో ఏవైనా మాలిషియస్ లింకుల్ని క్లిక్ చేసినా అవి అడ్డుకుంటాయి.

# సింధూ వైభవానికి వందేండ్లు




భారతావనికి ఎందరో వచ్చారు..శతాబ్దాలపాటు ఇక్కడ హుకుం చేశారు!దోచుకున్నంత దోచుకున్నారు!మనకు బతకడం చేతకాదని గేలి చేశారు. ఇక్కడి వాళ్లకు కట్టూబొట్టూ, నాగరికత నేర్పిందే తామని చరిత్ర రాసుకున్నారు.కానీ, మన వైభవం ఏనాటిదో చాటి చెప్పింది సింధూ నాగరికత. వేల సంవత్సరాల కిందట వందల ఏండ్లు కొనసాగిన సింధూ వైభవం.. ప్రపంచానికే పాఠం. నేటి మన మేటి జీవన విధానానికి మూలం. పరిపాలనలో సూత్రాలు, గృహనిర్మాణంలో చిత్రాలు, వ్యవసాయంలో విధానాలు.. అత్యున్నత జీవనశైలికి ఆలవాలమై, భారతదేశ అస్తిత్వాన్ని చాటి చెప్పిన సింధూ నాగరికత వైభవం వెలుగు చూసి వందేండ్లు అయింది. ఇది ప్రాచీన భారతదేశ వైభవం సింధూ నాగరికత బయల్పడిన శతాబ్ది సంవత్సరం. అయితే, చాలామందికి మనదేశ చరిత్ర, సంస్కృతి మూలాల గురించి అంతగా తెలియవనే చెప్పుకోవాలి. అసలు భారతదేశ చరిత్ర సింధూ నాగరికతతో మొదలవుతుంది. ఇది దాదాపు ఐదువేల ఏండ్ల ప్రాచీనమైంది. అంటే అంతకుముందు మనుషులు లేరని కాదు.. అదంతా ఆదిమ దశ. వాడిన వస్తువుల ఆధారంగా జీవిత విధానం తెలుసుకోవాల్సిందే! అదే సింధూ నాగరికతలో ప్రజలకు తమదైన పట్టణ ప్రణాళిక, ఆరాధన, లిపి సంప్రదాయాలు ఉన్నాయి.ఈ నాగరికత ప్రధానంగా సింధూ, దాని ఐదు ఉపనదులు, థార్ ఎడారిలో ఇంకిపోయిన సరస్వతీ నదుల కేంద్రంగా భారత్, పాకిస్తాన్ దేశాల్లో విస్తరించింది. ప్రసిద్ధ నగరాలైన హరప్పా, మొహెంజోదారో దేశ విభజనతో పాకిస్తాన్‌కు వెళ్లిపోయాయి. గుజరాత్‌లోని లోథాల్, రాజస్థాన్‌లోని కాలిబంగన్, హర్యానాలోని రాఖీగఢీ భారత్‌లో ప్రసిద్ధ స్థలాలు. పురావస్తు వివరాల జోలి అలా ఉంచితే%ా% భారతీయుల ఆరాధనకు సంబంధించిన కోనేరు, పశుపతి రూపంలో శివుడు, అమ్మవారి ఆరాధనకు మూలాలు సింధూ నాగరికతలోనే ఉండటం విశేషం.వందేళ్లకు ముంద సరిగ్గా చెప్పాలంటే 1924 సెప్టెంబర్ 20 కంటే ముందు నైలు నది ప్రవహించే ఈజిప్ట్, యూఫ్రటిస్-టైగ్రిస్ నదుల పరీవాహక ప్రాంతమైన మెసపొటేమియా (ఇప్పటి ఇరాక్) వంటి దేశాల్లోని అతికొద్ది నదీ తీర మైదానాలలోనే అత్యంత పురాతనమైన నాగరికతలు మనుగడ సాగించాయని నమ్మేవారు. కానీ, ఆ రోజున అప్పటి భారత పురావస్తు శాఖ అధికారి సర్ జాన్ మార్షల్ 'ఇలస్ట్రేటెడ్ లండన్ న్యూస్' పత్రికలో 'ఫస్ట్ లైట్ ఆన్ లాంగ్ ఫర్గాటెన్ సివిలైజేషన్' (దీర్ఘకాల విస్మృత నాగరికతపై తొలి వెలుగు) అనే వ్యాసం రాశాడు. దీంతో భారతదేశంలో కూడా ప్రపంచ నాగరికతలతో సమానంగా తులతూగిన నాగరికత ఒకటి వర్ధిల్లిందని మొట్టమొదటిసారిగా ప్రపంచానికి తెలిసింది.ఆ వ్యాసంలో మార్షల్ ఆనాటికి భారత్‌లో బయల్పడిన రెండు నగరాలు%ా% హరప్పా, మొహెంజోదారో గురించే ప్రస్తావించాడు. ఆ తరువాత గడిచిన వందేండ్లుగా జరుగుతున్న పురావస్తు తవ్వకాల్లో అలాంటివి సుమారు రెండువేల నగరాలు వెలుగు చూశాయి. ఆ నగరాలలో బయల్పడిన పురావస్తు విశేషాల విశ్లేషణ ఈ సింధూ మైదాన ప్రాంతంలో వర్ధిల్లిన నాగరికత ప్రపంచంలోని ఇతర నదీ తీర మైదాన ప్రాంతాలకు వ్యాపించిందని తెలియజేసింది.సుమారు 2350 ఏళ్ల కిందట గ్రీకువీరుడు అలెగ్జాండర్ ప్రపంచ దండయాత్రలో భాగంగా భారతదేశ వాయవ్య సరిహద్దుల వరకు వచ్చాడు. అప్పుడు ఆయన పరివారంలోని కొంతమంది హరప్పా-మొహెంజోదారో నగరాల శిథిలాలను చూశారు. అంత పెద్దదిబ్బల వెనుక చారిత్రక ఆంతర్యమేమిటో తెలియక విస్తుపోయారట. 1826లో కూడా ఐరోపా ఖండానికి చెందిన పరిశోధకుడు ఆ దిబ్బలను చూసి ఆశ్చర్యపోయాడట. ఆ దిబ్బలలో ప్రత్యేకించి హరప్పా దిబ్బలలో 1850లలో రైల్వే లైన్ల నిర్మాణం కోసం కాంట్రాక్టర్లు పెద్ద ఎత్తున ఇటుకలను తరలించారు.దాన్ని అప్పటి భారత పురావస్తు శాఖ అధికారి అలెగ్జాండర్ కన్నింగ్హమ్ చూస్తూ ఊరకుండిపోయాడట. చివరికి 1920లో పురావస్తు శాఖ అధికారి రఖల్ దాస్ బెనర్జీ మొహెంజోదారో దిబ్బలపైనున్న 2వ శతాబ్దం నాటి కుషాను రాజుల కాలపు బౌద్ధస్తూపం, దానికి అనుబంధంగా ఉన్న బౌద్ధ ఆరామ, విహారాలను బయల్పరిచే తవ్వకాలు చేపట్టాడు. ఆ సమయంలోనే వాటి కింద అత్యంత ప్రాచీన మహానగరపు ఆనవాళ్లు ఉండటాన్ని గుర్తించాడు.అనంతరం దశాబ్ద కాలంలో (1921-31) జరిపిన తవ్వకాలలో పాకిస్తాన్‌లోని సింధ్ రాష్ట్రంలో ఉన్న మొహెంజోదారోలో అంతకుమునుపు రెండు మూడు సహస్రాబ్దుల ముందే అత్యంత ప్రాచీన పట్టణ నాగరికత వర్ధిల్లిందని తెలిసింది. అదేకాలంలో దయారామ్ సాహ్నీ అనే మరో పురావస్తు శాఖ అధికారి పాకిస్తాన్ పంజాబ్ ప్రాంతంలోని హరప్పా దగ్గర చేపట్టిన తవ్వకాలలో కూడా సమకాలికంగా మరో మహానగరం వర్ధిల్లిందని తెలిసింది. సుమారు 650 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ రెండు నగరాలూ సింధూ నది లోయలో ఉండటం వల్ల ఈ నగర నాగరికతకు 'సింధూ లోయ నాగరికత' అనే పేరు వచ్చింది.నాగరికత విస్తృతిఆ తరువాత ఈ వందేండ్ల కాలంలో ఈ నాగరికతకు చెందిన వందలాది నగరాలు వెలుగు చూశాయి. 1947లో భారతదేశం నుంచి పాకిస్తాన్ విడిపోవడం వల్ల రెండు దేశాల్లోనూ ఇప్పటివరకు సుమారు 1500 ప్రదేశాల్లో తవ్వకాలు జరిపారు. భారతదేశంలో సింధూలోయ నగరాలు సరస్వతి, తపతి, నర్మద, గోదావరి నదుల లోయల్లో కూడా విస్తరించాయని తెలిసింది. ఇంకా దక్షిణంగా కేరళలోని నీల నది, తమిళనాడులోని వైగై నది ప్రాంతాల వరకూ ఈ నాగరికత విస్తరించిందని కూడా వాదనలు ఉన్నాయి. ఉత్తర దిశలో టిబెట్‌లోని కైలాస పర్వతం వరకూ ఈ నాగరికత వ్యాప్తి చెందిందనీ పేర్కొంటారు. ఒక రకంగా చెప్పాలంటే సింధూ లోయ నాగరికత అని తొలుత పేర్కొన్న నాగరికత క్రమంగా భారతదేశం అంతటా విస్తరించిందని తెలియవస్తున్నది.




### భారత్ నుంచే వలసలు

హరప్పా, మొహెంజోదారో నగర శిథిలాల్లో లభించిన చిత్రిత పాత్రలు (పెయింటెడ్ సెరామిక్ వేర్), లిఖిత ముద్రికలు మధ్యధరా సముద్ర తీర ప్రాంతాల్లో కూడా కొన్ని పోలికలతో లభించాయి. దీంతో సింధూ నాగరికతపై ఆ ప్రాంతాల ప్రభావం ఉందని తొలుత భావించారు. మొహెంజోదారో తవ్వకాలు చేపట్టిన రఖల్ దాస్ బెనర్జీ 'ఈ సంస్కృతికి తూర్పు మధ్యధరా ప్రాంతంలోని ఐజియా సంస్కృతితో ప్రత్యక్ష పరిచయం ఉంది' అన్నాడు. 'ఇక్కడి పెయింటెడ్ సెరామిక్ వేర్, లిఖిత ముద్రికల పోలికలు క్రీట్ దేశంలోని మినోవా పురావస్తువుల్లో కనిపిస్తాయి' అని కూడా ఆయన పేర్కొన్నాడు.ఆయనే ఇంకా 'ఇక్కడి లిఖిత ముద్రికలకు, మధ్యధరా ప్రాంతంలోని మైసేనియా యుగపు చిత్రలిపికి ఒక సామ్యత కనిపిస్తుంది' అనీ అన్నాడు. ఆయన వ్యాఖ్యల ఆధారంగా సర్ జాన్ మార్షల్ సింధూ నాగరికత పశ్చిమ దేశాల నుంచి చొచ్చుకు వచ్చిన నాగరికత అని, ఆ తరువాత యుగాల్లోనూ చోటు చేసుకున్న మానవ వలసలే భారత 'దేశీయ' సంస్కృతి వృద్ధి చెందడానికి కారణం అని అభిప్రాయం వ్యక్తంచేశాడు. అయితే, అలా అని చెప్పడానికి స్పష్టమైన కారణాలూ కనిపించవనీ ఆయనే అన్నాడు. బలూచిస్తాన్‌లో లభ్యమైన చిత్రిత పాత్రలు, ఇతర వస్తువుల్లో సింధూ లోయలోని వస్తువులతో సామ్యత ఉంది. దీంతో భాషా పరమైన కారణాల నేపథ్యంలో మధ్యధరా ప్రాంతాలతో సంబంధాలు కలిగిన ద్రావిడ జాతులు అప్పటి భారత్‌లో ప్రవేశించాయనీ సర్ జాన్ మార్షల్ అన్నాడు.ఆ తరువాత కాలంలో పలువురు పరిశోధకులు ఓ పక్క సింధూ నాగరికతకు ద్రావిడ భాషా ప్రజల మూలాలు ఉన్నాయని చెప్తూనే, బయటి దేశాల నుంచి వచ్చిన ఆర్యులు ఇక్కడి సింధూ నాగరికతను నాశనం చేసి తమ వైదిక నాగరికతను భారతదేశంలో విస్తరింపజేశారంటూ సిద్ధాంతీకరించారు. అలా భారతదేశానికి అనాది కాలం నుంచే దేశీయ స్వతంత్ర రాజకీయ, సామాజిక-సాంస్కృతిక వ్యవస్థలు లేవనే అర్థం స్ఫురించేలా వ్యాఖ్యానించారు. కానీ ఇటీవల ఢిల్లీకి వాయవ్యంగా 150 కి.మీ. దూరంలో హర్యానాలో ఉన్న రాఖీగఢ్‌లో లభించిన సింధూ నాగరికత పూర్వయుగానికి చెందిన మానవ కళేబరాల డీఎన్ఏ పరీక్షలు సింధూ ప్రజలు విదేశాల నుంచి వచ్చినవారు కాదని, ఈ దేశీయులేనని, వీరికి- అండమాన్ దీవుల్లో నివసిస్తున్న ప్రజలకూ జన్యు సంబంధాలు ఉన్నాయని నిర్ధారించాయి.



### బౌధాయన శ్రౌత సూత్రంలోనూ

ఇక క్రీ.పూ. 6వ శతాబ్దానికి చెందినదిగా భావిస్తున్న 'బౌధాయన శ్రౌత సూత్ర' (18.44) లోని 'ప్రత్యయన్ అమావసుః ప్రవవ్రాజ' అనే సూత్రం 'పురూరవుడు- ఊర్వశి సంతానమైన అమావసువు వంశీకులైన గాంధార, పరశు, ఆరట్టలు పశ్చిమ ప్రాంతాలకు వలసపోయి తమ పేర్లతో గాంధార, పర్షియా, ఆరరత్ మొదలైన దేశాలను పాలించారు' అని విశదం చేసింది. టర్కీలోని బోగజ్‌కోయిలో లభించిన క్రీ. పూ. 1380 నాటి వ్యాపార సంబంధ శాసనాలు ప్రస్తావించిన ఇందర, మిత్రస్, ఉరువనస్, నాసతియ అనే దేవతలు భారత వైదిక దేవతల పేర్లే కావడం గమనార్హం.ఆ తరువాత రెండు శతాబ్దాలలో%ా% అంటే క్రీ.పూ.12వ శతాబ్దం నాటికి భారత్ నుంచి వలస వెళ్లిన ప్రజలు గ్రీసు దేశంలోని మినోవా-మైసేనియా సంస్కృతిని నిర్మూలించి అక్కడ తమ సంస్కృతిని ప్రవేశపెట్టారు. ఆరరత్‌లోనైతే క్రీ.పూ. 3వ సహస్రాబ్దం అంతమయ్యే నాటికే అక్కడ భారత సంస్కృతి పరిఢవిల్లింది.బౌధాయన శ్రౌత సూత్రం లోని 'ప్రాణాయః ప్రవవాజ తస్యతే కురు పాంచాలః కాశీ విదేహా ఇత్యేతద్ ఆయనం ప్రప్రాజం' అనే సూత్రం 'పురూరవ- ఊర్వశి సంతానమైన ఆయు తూర్పు వైపునకు వలసపోగా అతని సంతతివారే కురు పాంచాలులు, కాశీ విదేహులు అయ్యారు' అని ప్రస్తావించింది. క్రీ.పూ.2వ సహస్రాబ్దంలో రాజస్థాన్‌లోని బనస్ లోయలో వర్ధిల్లిన కాంస్య యుగ సంస్కృతి అక్కడి (పశ్చిమం) నుంచి తూర్పు వైపున గంగా మైదానంలో ఉన్న కురు పాంచాల, కాశీ (ఉత్తరప్రదేశ్), విదేహ (వాయువ్య బీహార్) వైపు ప్రయాణించడం పురావస్తు తవ్వకాల ద్వారా కూడా రుజువైందని భారత పురావస్తు శాఖ సంచాలకులుగా పనిచేసిన బి.బి.లాల్ చెప్పారు.



### భారతీయ సంస్కృతి మూలాలు

భారత్ పాకిస్తాన్ దేశాల్లో విస్తరించిన సింధూ-సరస్వతీ నదీ తీరాల్లో వెలసిన నగరాల తవ్వకాల ద్వారా భారత దేశ సంస్కృతికి మూల రూపాలైన ఎన్నో విషయాలు వెలుగు చూశాయి. వాటిలో మత విశ్వాసాలు, లిపికి సంబంధించిన విషయాలు బాగా ఆసక్తిని రేకెత్తించాయి. మొహెంజోదారోలో వందేండ్ల కిందట విశాలమైన మందిరం, యజ్ఞవేదిక, ఉంగరం ఆకారపు శిల్పాలు (రింగ్ స్టోన్స్), సమాధులు వెలుగు చూశాయి. ఆ తవ్వకాలు చేపట్టిన రఖల్ దాస్ బెనర్జీ ఆ విశాలమైన మందిరం మధ్యలో విగ్రహం ఉండేదేమో అన్నాడు.కానీ, తదనంతర కాలంలో మందిరంగా భావించిన ఆ నిర్మాణం విశిష్ట లక్షణాలతో విలసిల్లిన కోనేరు (గ్రేట్ బాత్) అని తేలింది. రకరకాల పరిమాణాలు, రంగుల్లో లభించిన రింగ్ స్టోన్స్ ఉపరితలం, అడుగు భాగాలు వంకరటింకరగా ఉన్నాయట. వాటిని రఖల్ దాస్ భర్తరీలు అని పేర్కొన్నాడు. భర్తరీలు అంటే నిత్యం ప్రకాశించే హోమగుండాలు అని అర్థం. ఆ తరువాతి కాలపు తవ్వకాల్లో సింధూ నాగరికత ప్రజలు పూజించిన యోని, లింగం బొమ్మలు లభించాయి. వీటి సంయోజిత రూపమే తదనంతర కాలపు శివలింగంగా పరిణమించిందని చెప్పవచ్చు.

### ద్రావిడ భాష కావచ్చు

తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం మొదలైనవి ద్రావిడ భాషలు. వీటికి మూలం సింధూ ప్రజల భాష కావచ్చని కొంతమంది పురావస్తు శాస్త్రజ్ఞులు, చరిత్రకారుల అభిప్రాయం. సింధూ-సరస్వతి మైదాన నగరాల్లో లభించిన అతి ముఖ్యమైన వస్తువులు వివిధ రకాలైన చిత్రాలు, అక్షరాలతో కూడిన ముద్రికలు. వేలాదిగా లభించిన ఈ ముద్రలను స్టియటైట్, రాయి, పేస్ట్, ఏనుగు దంతాలతో చేశారు. కొన్ని రాగి కడ్డీలు కూడా లభించాయి. ఈ ముద్రికలు చాలావరకు చతురస్ర ఆకారంలో ఉన్నాయి. వాటిపైన ఇప్పటికీ సరిగా అర్థం కాకుండా ఉన్న రాతలను సర్ జాన్ మార్షల్ 'చిత్రలిపి' (పిక్టోగ్రఫిక్ స్క్రిప్ట్) అన్నాడు. వాటిపైన ఎద్దులు, కొమ్ము ఉన్న మృగం మొదలైన జంతువుల బొమ్మలు అసాధారణంగా కనిపిస్తాయి. అనంతర కాలంలో ఆ ముద్రికలపై విశేష పరిశోధన చేసిన ఐరావతం మహదేవన్ సుమారు 4 వేల ముద్రికల పైన దాదాపు నాలుగు వందల అక్షరాలతో రాసిన శాసనాలను (లెజెండ్స్) ఒక బృహత్తర నిఘంటువులో పొందుపర్చాడు. ఆయన, అస్కో పర్పోల అనే మరో విశిష్ట పరిశోధకుడు ఆ ముద్రికల పైనున్న లిపి భాష ద్రావిడ భాషలకు సంబంధించిందని భావించారు.ఒక రెండు విశిష్టమైన ముద్రికల పైన చిత్రితమైన యోగాసన మూర్తిని మార్టిమర్ వీలర్ అనే పురావస్తు శాఖ అధికారి 'పశుపతి శివుడు' కావచ్చని అభిప్రాయపడగా, ఒకరిద్దరు ఇటీవలి కాలపు పరిశోధకులు మాత్రం ఆ బొమ్మపై 'సర్ప శైలి'లో లిఖించిన అక్షరాలను 'రిషభ నామన్ కత' అని చదివి, వృషభనాథుని కొడుకు భరతుడు పాలించిన భూభాగానికే భారతదేశం అనే పేరొచ్చిందని తెలిపారు. కాగా, రెండేళ్ల కిందట చేసిన బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సింధూ లిపిని చదవడం పూర్తయిందని అన్నారు. అయినప్పటికీ ఆ లిపి, భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి తదితర విషయాలు సాధికారికంగా, శాస్త్రీయంగా ప్రజలకు ఇంకా తెలియవలసి ఉంది.



## మాకు కొలువులు ఇప్పించండి!

కొలువుల కోసం నిరుద్యోగ యువకులమైన మేము ఎవరేం చెప్పినా నమ్మినాం. అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను కూడా నమ్మినం. రాష్ట్రవ్యాప్తంగా ఊరూరా తిరిగి 'చేయి గుర్తుకు ఓటు వెయ్యి'మని రెండు చేతులెత్తి ప్రజలను వేడుకున్నాం, వారిని ప్రాధేయపడ్డాం. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందో, రాదో అన్న అనుమానం సొంత పార్టీ నేతల్లోనే ఉండేది. కానీ, ఆ సమయంలో నిరుద్యోగులంతా ఏకమై ఆ పార్టీకి మద్దతునిచ్చి అధికారంలోకి వచ్చేలా కృషిచేశాం. ఇది నిరుద్యోగుల ప్రభుత్వమని, మా ప్రజా ప్రభుత్వంలో నిరుద్యోగులదే పెద్ద చేయి అని సంబురపడ్డాం. ఇక మాక్కూడా కొలువులు దక్కుతాయనే నమ్మకం పెరిగింది. ఎన్నికల మ్యానిఫెస్టోలో భాగంగా జాబ్ క్యాలెండర్ ప్రకటించి దాని ద్వారా ఏటా 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసుకుందామని ప్రభుత్వం ప్రకటిస్తే మా ఆశలకు రెక్కలు తొడిగాయి. స్వయంగా రాహుల్ గాంధీ 'ఇది నా గ్యారెంటీ' అని హామీ ఇవ్వడం, 'ఈ హామీలు అమలు చేయకపోతే మాపై పోరాడండి' అని ప్రియాంక గాంధీ చెప్పడంతో మాకు కొండంత భరోసా కలిగింది.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కూడా 'మా ప్రభుత్వం నిరుద్యోగుల ప్రభుత్వం' అని చెప్పడంతో కాంగ్రెస్ మాట తప్పని, మడమ తిప్పని ప్రభుత్వమనుకున్నాం. ఆ మాట నిరుద్యోగుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంచింది. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించినట్టుగా చట్టబద్ధమైన జాబ్ క్యాలెండర్ అమలుచేసి ఏటా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తుందనే నమ్మకం పెరిగింది. మేము అనుకున్నట్టుగానే పెండింగ్‌లో ఉన్న ఉద్యోగాలను శరవేగంగా భర్తీచేసి కొత్త సంవత్సరంలో పకడ్బందీగా జాబ్ క్యాలెండర్ అమలుచేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. టీజీపీఎస్సీ చైర్మన్ పదవీ కాలం పూర్తి కాకముందే కొత్త చైర్మన్‌ను నియమించడంతో నిరుద్యోగుల ఆశలకు రెక్కలు తొడిగాయి. కోచింగ్ సెంటర్ల దోపిడీ నుంచి గ్రామీణ పేద విద్యార్థులకు ఇక విముక్తి కలుగుతుందని సంతోషపడ్డాం. తల్లిదండ్రులకు లక్షల కోచింగ్ ఫీజు భారం తగ్గిందని ఊపిరి పీల్చుకున్నాం. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్టు ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తుందని ఎదురుచూస్తున్నాం. కానీ, ఆ హామీ ఇంకా అమలు కావడం లేదు. అంతేకాదు, అనుభవజ్ఞులైన అధ్యాపకుల చేత నాణ్యమైన కోచింగ్‌ను అందిస్తుందని ఆశపడ్డాం.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్వయంగా అశోక్‌నగర్ వచ్చి నిరుద్యోగుల బాధలను కండ్లారా చూసి చలించిపోయి, ఏడాది తిరిగేలోగా ఉద్యోగాల భర్తీ, చట్టబద్ధమైన జాబ్ క్యాలెండర్, 25 వేల టీచర్ ఉద్యోగాలతో మెగా డీఎస్సీ, రూ.4 వేల నిరుద్యోగభృతి, పరీక్ష ఫీజులు వసూలు చేయబోమని, లైబ్రరీలను అభివృద్ధి చేస్తామని, పరీక్ష పరీక్షకు తగినంత సమయం ఇస్తామంటూ అనేక హామీలు ఇవ్వడంతో మాకు మంచిరోజులు వచ్చాయనుకున్నాం. ఇగ కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరింది కాబట్టి మాకు కొలువుల పండుగే అనుకున్నాం. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన తర్వాత కేవలం 12 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసింది. ఇంకా 2 లక్షల ఉద్యోగాలను ఎప్పుడు భర్తీ చేస్తుందో అర్థం కావడం లేదు.నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవడం కాంగ్రెస్ పార్టీకి సరికాదు. అంతేకాదు, ఈ ప్రజా ప్రభుత్వ గౌరవాన్ని పెంచదు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు ప్రభుత్వం ఉద్యోగుల రిటైర్మెంట్ వయస్సు పెంచబోతున్నదని వార్తలు వస్తున్నాయి. దీంతో నిరుద్యోగుల్లో నిరాశ ఆవహించింది. ఒక వేళ ఆ నిర్ణయం అమల్లోకి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లినట్టే. నిరుద్యోగులంటే నిరక్షరాస్యులు కాదనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఖాళీ అయ్యే ప్రతి ఉద్యోగాన్ని, మరుసటి నాడే భర్తీ చేసేలా కృషిచేయాలి. ప్రభుత్వం ఇచ్చే వందల ఉద్యోగాలకు లక్షలమంది నిరుద్యోగులు పోటీ పడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు కూడా పరిమితంగానే ఉంటాయి. కాబట్టి, ప్రైవేట్ ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి. తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు ఇచ్చే కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వం రాయితీలు ప్రకటించాలి. ప్రోత్సాహకాలను అందించాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే నియామకాల కోసం కాబట్టి, ప్రైవేటు ఉద్యోగాల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకు దక్కేలా ప్రభుత్వం చట్టం తీసుకురావాలి.పరిశ్రమలకు కావాల్సింది నైపుణ్యం ఉన్న మానవ వనరులే కాబట్టి, నిరుద్యోగులకు సాంకేతిక నైపుణ్యాలను అందివ్వాలి. అందుకు తగ్గట్టుగా ప్రతి మండలంలో శిక్షణా కేంద్రాలను ఏర్పాటుచేయాలి. పరిశ్రమలు కోరుకుంటున్నట్టు, పారిశ్రామిక అవసరాలు తీర్చేలా విద్యావ్యవస్థను సమూలంగా మార్చాలి. ముఖ్యమంత్రి ప్రతి నెల ఏదో ఒక యూనివర్సిటీని తప్పకుండా సందర్శించాలి. 30 లక్షల నిరుద్యోగుల జీవితాలను దృష్టిలో పెట్టుకొని ఏటా బడ్జెట్‌లో 3 శాతం నిధులను ప్రత్యేకంగా కేటాయించాలి. నిరుద్యోగ యువతీ, యువకులకు వ్యాపారం చేసుకునేందుకుగాను ప్రభుత్వం ఉదారంగా రుణాలను అందించినప్పుడే కొలువుల తెలంగాణ అవతరిస్తుంది. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

# రాబడిపై దాడి, మళ్లీ అదే గారడీ!




గవర్నమెంటే గండమయ్యాక, దాని నెత్తి మీదున్న గంపలో ఏముంటుందో ప్రజలకు తెలియదా? అందుకే, నేటి నుంచి బడ్జెట్ సమావేశాలు మొదలవుతున్నా, మొహం అటువైపు పెట్టేవారే లేరెవ్వరు. నిజానికి బడ్జెట్ సమావేశాలకు మూడు, నాలుగు నెలల ముందునుంచే వివిధ వర్గాలు నిధుల కేటాయింపుల కోసం మంత్రి మండలికి దరఖాస్తుల దండలేసేవి.కానీ, 'ఉండబట్టలేక ఓటేస్తే/ ఉన్న బట్టా లాక్కున్నట్టు' అని అలిశెట్టి ప్రభాకర్ అన్నట్టుగా, ఏడాదిన్నర నుంచి హస్తం సర్కార్ అన్నీ లాగేసుకున్నాక, సర్కారు వారి వరాల కోసం ఆశపడే వెర్రివాళ్లు ఇంకా ఉంటారా? అందుకే, ఇందిరమ్మ సర్కార్ బీరువాలోకి కన్నేసే ఆలోచన కలలో కూడా ఎవరికీ లేకుండా పోయింది.వాస్తవానికి ఏడాదిన్నర కిందటి దాకా కేవలం అవగాహనపరులే కాదు, ఆశా జీవులందరికీ మార్చి నెలపై ఎంతో ఆసక్తి ఉండేది. వర్షాకాల, శీతకాల శాసనసభ, మండలి సమావేశాల కంటే, పద్దును ప్రజల ముందుంచే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలపైనే కొన్నిరోజుల ముందు నుంచే జనంలో జోరైన చర్చలు నడిచేవి. మీడియా కూడా గత బడ్జెట్‌లో వివిధ రంగాలకు జరిపిన కేటాయింపులు, వాస్తవ ఖర్చులు, అంచనాలు, ఖర్చులకు మధ్య ఫలితాలు, తదితర వాస్తవాలపై లోతైన కథనాలను ప్రసారం చేసేది. నిజానికి గతంలో ఉమ్మడి రాష్ట్రంలో రాజకీయ దురంధరులు, ఘనాపాటీలెందరో చట్టసభ సభ్యులుగా ఉన్నప్పటికీ, మిగతా సభాసమావేశాలు ఆకర్షించినంతగా బడ్జెట్ సెషన్‌లు సామాన్యుల దృష్టిని ఆకట్టుకోకపోయేటివి. ప్రజల అనుభవంలో ప్రతిఫలించని, అసలు వారికి అర్థమే కానీ అంకెల విన్యాసాలుగా బడ్జెట్ సమావేశాలుండేవి. సర్కార్ వారి ఆదాయ, వ్యయాల ప్రణాళికలు బేతాళ మాంత్రికుడి చిక్కు ప్రశ్నల్లా అందరినీ బెదరగొట్టేవి. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల బడ్జెట్‌ల విశ్లేషణ ఆర్థికరంగ నిపుణుల సంబంధిత వ్యవహారంగా అందరూ భావించేవారు.కానీ, 2001లో టీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత అసెంబ్లీ సమావేశాల నిర్వహణలో బడ్జెట్ సెషన్స్ ప్రాధాన్యమే పూర్తిగా మారిపోయింది. ఊకదంపుడు ఉపన్యాసాలు, స్వోత్కర్షలు, పాండిత్య ప్రదర్శనలు, కొటేషన్లు, కొర్రీలు, వేళాకోళాల వాదోపవాదాల స్థానంలో, వివేకవంతమైన విశ్లేషణ, వివక్షపై లోతైన అన్వేషణ మొదలైంది. ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయాల్లో పాలకుల పక్షపాతం, రాబడి, వ్యయాల వ్యత్యాసం వెనుక రాజకీయ కనికట్టును కేసీఆర్ కుండబద్దలు కొటినట్టుగా తేటతెల్లం చేయడంతో, విత్త విధానంపై తెలంగాణ తన చూపును తిప్పింది. ఆనాటి సమైక్యాంధ్ర సర్కార్‌లు నిధుల కేటాయింపులో తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని, చాట్లో నిప్పులు పోసి చెరిగినట్టు కేసీఆర్ సభ లోపల, వెలుపల చీల్చి చెండాడటంతో, జరుగుతున్న మోసం జనాల చెవికెక్కడం మొదలైంది. పద్దులో పస్తులు తెలంగాణకు, పండుగను సీమాంధ్రకు పంచే పక్షపాత పూరిత బడ్జెట్ ప్రసంగాలను బట్టలిప్పేసి, నగ్నంగా నిలబెట్టగలిగింది గులాబీ పార్టీ. దాంతో నాలుగున్నర దశాబ్దాల తర్వాత బడ్జెట్‌లో వడ్డిస్తున్న దగా మొత్తం దర్పణంలో చూసినట్టుగా రాష్ట్ర ప్రజలందరి ముందు ఆవిష్కృతమైపోయింది. అప్పటిదాకా పడుతూ లేస్తూ, పనైపోయిందని అందరూ భావించిన ప్రత్యేక రాష్ట్ర పోరాటానికి బడ్జెట్‌ను భాస్వరంలా వాడి మండించింది బీఆర్ఎస్ పార్టీ. దానివల్ల ఆదాయ, వ్యయాల అంచనాల్లో సర్కార్ల అంకెల గారడీ అందరినోటా చర్చనీయాంశంగా మారింది.1956 నుంచి 2014 మధ్య కాలంలో ఉద్దేశపూర్వకంగా అమలుచేసిన ఆర్థిక విధ్వంసక నమూనా, తెలంగాణ నుంచి సర్వస్వం లాగేసుకొని ఈ ప్రాంతాన్ని నిస్సహాయమైన నేలగా మార్చివేసింది. జీవితాలను జైళ్లు, బెయిల్లుగా మార్చి, ఊర్లను వలసలు, స్మశానాలుగా పెంచిన వికృత వృద్ధి నమూనాకు వ్యతిరేకంగా చీమల దండుకు మర్మం నేర్పినట్టు, మేకల మందను యుద్ధానికి సిద్ధం చేసినట్టు తెలంగాణ జనాన్ని తిరగబడేలా తీర్చిదిద్దింది కేసీఆర్ అనుచరదళం. ఉపరితలంలో సల్పుతున్న నొప్పులకు పునాదిలో తిష్టవేసుకొని ఉన్న సుదీర్ఘ మౌలిక రుగ్మతలపై స్పష్టమైన అవగాహనను ఉద్యమ అనుభవంలోంచి అవగాహన చేసుకున్న బాధ్యతాయుత రాజకీయ శక్తి బీఆర్ఎస్. అందువల్లనే ఉద్యమ కాలంలో బడ్జెట్‌లో వివక్షా గోడలను శాసనసభ లోపలే ఎలా బద్దలు కొట్టిందో, అధికార పార్టీగా సైతం విత్త నిర్వహణను సమగ్రాభివృద్ధి విప్లవానికి ఆదెరువుగా రూపొందించింది. దానివల్లనే ప్రగతిలో ఫీనిక్స్ పక్షిలా తెలంగాణ రాష్ట్రం స్వల్పకాలంలోనే ఆరోగ్యకర అభివృద్ధిని సాధించింది. పర్యాటకం, పోలీస్ బాధ్యతలకు మాత్రమే సర్కార్‌లు అనే ప్రపంచ బ్యాంకు విధానాన్ని విసిరి, పదేండ్ల పద్దుల్లో ఆర్థికశాస్త్రం, సామాజిక శాస్త్రంకు పొత్తు కుదుర్చి నవీన వృద్ధి నమూనా జెండా ఎగరేసింది గులాబీ సర్కార్.పేదల కన్నీరు తుడువని ఆర్థిక ప్రగతి అస్థిరమైనది మాత్రమే కాదు, అన్యాయమైనది కూడా అనే కేసీఆర్ ఉదాత్తమైన భావనల వెలుగులో 2014-15 నుంచి 2023-24 దాకా రాష్ట్ర బడ్జెట్‌లు రూపొందించబడ్డాయి. 2,90,396 కోట్లతో నాటి ఆర్థికమంత్రి హరీష్ రావు బీఆర్ఎస్ ప్రభుత్వ చివరి బడ్జెట్‌ను ప్రవేశపెట్టే నాటికే తెలంగాణ విపణి మార్పులను సంధానం చేసుకొని సౌభాగ్య రాష్ట్రంగా నిలదొక్కుకుంది.పదేండ్ల కిందట, తొలి నాటే కేసీఆర్ సర్కార్ ప్రతి ఇంటి కన్నీటినీ గుర్తించి, కారణాలు శోధించి, పరిష్కారాలకు ప్రతి పద్దులో చోటు కల్పించబట్టే తెలంగాణ అన్ని రంగాల్లో రారాజుగా ఎదిగింది. తలసరి ఆదాయం, పంటల దిగుబడి, వ్యవసాయ అనుబంధ రంగాల రాబడి, ఐటీ, పారిశ్రామిక ఉత్పత్తుల్లో దేశంలోనే తొలి ర్యాంకింగ్ రాష్ట్రంగా తెలంగాణ నిలవడం వెనుక అన్నివర్గాల ఆకాంక్షలు నెరవేర్చే శాస్త్రీయ ఆదాయ, వ్యయాల ప్రగతి ప్రణాళికలను ప్రతి ఏటా కేసీఆర్ ప్రభుత్వం రూపొందించింది.కానీ, ఏడాది కిందట లంకె బిందెలు కల గని కుర్చీనెక్కిన కాంగ్రెస్ సర్కార్ తెలంగాణ విజయగాథను తలకిందులుగా తిప్పేసింది. ఆడలేక మద్దెల ఓడన్నట్టు సీఎం రేవంత్ రెడ్డి పని చేతకాక సాకులు వల్లె వేస్తున్నాడు. లేకపోతే పంటలెండిపోతే నేను కారణమంటున్నారని వాపోయిన రేవంత్ లాంటి ముఖ్యమంత్రిని గతంలో చూశామా? భవిష్యత్తులో చూడగలమా? రైతులు రాలుతున్నా, విద్యార్థులు ఒరుగుతున్నా, ఆటో డ్రైవర్లు ఊపిరి విడుస్తున్నా.. ఒట్లూ, తిట్లూ, ఓట్ల జపం చేస్తూ కాలక్షేపం చేస్తున్న రేవంత్ రెడ్డిని ఏమన్నా పాపం లేదు. అందుకే జనం చెప్పలేని రీతిలో హస్తం సర్కార్‌పై బూతులతో దుమ్మెత్తి పోస్తున్నారు.ప్రభుత్వ నిర్వహణ చేతగాక, ప్రజా పట్టింపే లేక మంత్రి మండలి మొత్తం చేతివాటం కళా ప్రదర్శన చేయడంలో తలమునకలై ఉన్నారు. ఈ ప్రభుత్వ పనితనం పూర్తిగా అర్థమయ్యే, హస్తం సర్కార్ ఆర్థిక పద్దుపై ప్రజలు ఏ ఆశలూ వ్యక్తం చేయడం లేదు. 2024-25 వార్షిక బడ్జెట్‌లోనే 70 పేజీల్లో కుడి ఎడమల దగా సినిమా చూపించారు. పదేండ్ల ప్రగతి పంటపై పడిన బుల్డోజర్‌లా గతేడాది బడ్జెట్ కూల్చివేతను మిగిల్చింది. ఎక్కడైనా ఎద్దు పొడిచి ఎళ్లిపోయిన వారుంటారు కానీ, తెలంగాణలోనే పద్దు పొడిచి ప్రాణాలు వదిలిన ప్రజలున్నారు. మళ్లీ అదే గారడీతో జనం రాబడిపై దాడే తప్ప, రేవంత్ రెడ్డి సర్కార్ బడ్జెట్‌తో వారిగేదేముంటుందనేదే అన్ని వర్గాల భావన.

# ధర్మ సూక్ష్మమా, సూక్ష్మ ధర్మమా



కాంగ్రెస్ పాలన అంటేనే ధృతరాష్ట్ర కౌగిలి అని ప్రతీతి. ధృతరాష్ట్రుని కొడుకు దుర్యోధనుడు. దుర్యోధనుని జాతకం చూసింది విదురుడు.విదురుడు కురు సామ్రాజ్యంలో తెలివైన మంత్రి. దుర్యోధనుడి చేతిలో అధికారం పెడితే ఎప్పటికైనా రాజ్యం నాశనమవుతుందని ధృతరాష్ట్రునికి విడమరిచి వివరిస్తాడు. కానీ, ధృతరాష్ట్రునికి ఇవేమి పట్టవు. పుత్ర వాత్సల్యంతో దుర్యోధనుడికే రాజ్య పరిపాలన అప్పగిస్తాడు. అయినా ధర్మ ప్రభువులు ఏ నిర్ణయం తీసుకున్నా.. హీన జనోద్ధరణకే అంటూ విదురుడు ధృతరాష్ట్ర నిర్ణయాన్ని సమర్థిస్తాడు. తర్వాత జరిగిన కురుక్షేత్ర యుద్ధం మనకు తెలిసిందే.యుద్ధం జరుగుతున్నప్పుడు తీర్థయాత్రలతో కాలక్షేపం చేస్తాడు. ధర్మాధర్మ విచక్షణ, వివేచన శక్తి సంపన్నుడైన ధర్మాగ్రేసరుని అంతర్వాణియైన విదుర మహామంత్రికి ఈ కపటమేల అని అడిగితే..! అదే ధర్మసూక్ష్మం అంటారు పండితోత్తములు. కృతయుగం, త్రేతాయుగం, ద్వాపరయుగం మూడు యుగాలు సంపూర్ణమయ్యాయి. కలియుగంలోనూ ఈ ధర్మసూక్ష్మ అస్తిత్వ మనుగడ దినదిన ప్రవర్ధ మర్మం పండితులకే గానీ, పామర జనుల పుర్రెలకు జొర్రదు.ఉత్తరాది రాజనీతి పండితురాలు, న్యాయశాస్త్రంలో పట్టాభిషక్తురాలు, తెలంగాణలో ఢిల్లీ కాంగ్రెస్ దూత మీనాక్షి నటరాజన్ కూడా ధర్మసూక్ష్మ జపకార్యమే ముందేసుకున్నరు. మహాభారతం కథల సారం తీసి కాచి వడబోసి 'అప్నే అప్నే కురుక్షేత్ర' నవల రాసి, విదురుని పాత్రలోనే ఒదిగిపోయిన రచయిత్రి. భూదానోద్యమానికి 75 ఏండ్లు పూర్తయినప్పుడు తెలంగాణలో ఆమె పర్యటించారు. ఇక్కడి రాజకీయ పరిస్థితులు, జనజాతుల జీవన విధానాన్ని పరిశీలించి అర్థం చేసుకున్నారు.2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల పరిశీలకురాలిగా బాధ్యతలు తీసుకున్నారు. ఎన్నికల్లో గెలవటం కోసం తెలంగాణ కాంగ్రెస్ నాయకులు తొక్కుతున్న అడ్డదారులు.. అప్పటి పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్‌రెడ్డి గుప్పిస్తున్న బూటకపు హామీలు, ప్రకటిస్తున్న కపట గ్యారెంటీలు.. మోసపుటెత్తులు చూసి ఆమె కంగుతిన్నట్టు గాంధీభవన్‌లోనే చర్చ జరిగింది. 'ఆరు గ్యారెంటీలు ఆచరణ సాధ్యం కాదు. ఇంత ఆర్థికభారాన్ని మోయగలిగే శక్తి తెలంగాణ రాష్ట్ర ఖజానాకు లేదు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రజల్లో పార్టీ పట్ల వ్యతిరేక భావజాలం నెలకొంటుంది. పీసీసీ అధ్యక్షునికి పార్టీ కంటే పదవి మీదనే వ్యామోహం ఉన్నది. ఆయనకు రాజ్యాధికారం కట్టబెడితే కాంగ్రెస్ పతనం, వ్యవస్థల నాశనం తప్పదు' అని రాహుల్‌గాంధీకి వివరించినట్టు కాంగ్రెస్ వర్గాలు చెప్తున్నాయి. కానీ, రాహుల్‌గాంధీ తెలంగాణలో అధికారంలోకి రావడమే మొదటి ప్రాధాన్యం అని తెగేసి చెప్పటంతో నటరాజన్ విదుర పాత్రలోకి ఒదిగిపోయారు. అప్పటినుంచి అబ్జర్వర్ డ్యూటీల్లో అంటీముట్టనట్టున్న మీనాక్షి, కురుక్షేత్ర యుద్ధం జరుగుతున్నప్పుడు విదురుడు పుణ్యక్షేత్ర దర్శనానికి వెళ్లినట్టు, తెలంగాణ గడ్డ మీద శాసనసభ సంగ్రామం జరుగుతున్న వేళ తెలంగాణను వదిలేసి ఉత్తరాదికి వెళ్లిపోయారు.రాష్ట్రం సంపూర్ణంగా ధృతరాష్ట్ర కౌగిట్లోకి కూరుకపోయాక ఢిల్లీ దూతగా మళ్లీ వచ్చారు. ఆమె ప్రయాణం ఆకాశయానం అనుకొని కాంగ్రెస్ నేతలు పూలగుచ్ఛాలు పట్టుకొని నింగి వంక చూస్తుంటే.. రైలుబండి మీద జంక్షన్‌లో దిగి కాంగ్రెస్ కార్యకర్తల దృష్టిని తన వైపునకు తిప్పుకున్నారు. గాంధీభవన్‌లో రాట్నం పెట్టి నూలు వడికే దృశ్య రూపంతో మీడియా వీడియో లెన్స్‌లు గిర్రున ఆమె దిక్కే తిరిగాయి. రాహుల్‌గాంధీ హార్డ్‌కోర్ టీం మెంబర్.. నిజాయితీ పరురాలు.. పైరవీలు చేయరు.. లాబీయింగ్‌లు లేవు.. అతి సాధారణ జీవనం.. ఇలా ఎవరికి తోచిన ట్యాగ్‌లైన్ వారు తగిలించి మెయిన్ స్ట్రీమ్ మీడియా, సోషల్ మీడియా కథనాలు కథలు కథలుగా ప్రచారం చేశాయి.. చేస్తున్నాయి. నిజానికి ఆమె ప్రవర్తన కూడా అలాగే ఉన్నది. గతంలో ఇక్కడ పనిచేసిన ఢిల్లీ దూత ప్రదర్శించిన రాజదర్పం ఈమెలో లేదనే చెప్పవచ్చు.. కానీ కపటం మాటేమిటి? తెలంగాణలో ఫిరాయింపు రాజకీయాలకు ఆమె వత్తాసు ఏమిటి? కాంగ్రెస్ పార్టీ కోసం చెమట తీసిన ఆడబిడ్డలను వదిలేసి విజయశాంతికి ఎమ్మెల్సీ గ్లామర్ తొడుగులేమిటి? ఇవి ఆమె కండ్ల ముందు జరిగాయా? కళ్లు మూసుకుంటే జరిగాయా? అనేది మీమాంస.ఎమ్మెల్యే కోటాలో శాసనమండలికి ఐదు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో 65 మంది ఎమ్మెల్యేల బలం ఉన్నది. దాని మిత్రపక్షం సీపీఐ పార్టీకి ఒక్క సీటున్నది. ఈ బలంతో కాంగ్రెస్ పార్టీ 3 స్థానాలు మాత్రమే గెలుచుకునే అవకాశం ఉన్నది. నాలుగో అభ్యర్థి గెలుపునకు అవసరమైనంత బలం కాంగ్రెస్ పార్టీకి లేనే లేదు. ఎంఐఎంను పార్టీని మిత్రపక్షంగా కలుపుకొని పోయినా, నాలుగో స్థానం గెలిచే అవకాశమే లేదు. అయినా నాలుగో అభ్యర్థిని నిలబెట్టారు అంటే ఫిరాయింపుదార్లను ఓటు వేయమని ఉసిగొల్పటమే కదా? ఇంకా రాజకీయ నిజాయతీ ఎక్కడిది? బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి, గోడదూకి కాంగ్రెస్‌లోకి వచ్చిచేరిన 10 మంది ఎమ్మెల్యేల తీరు సుప్రీంకోర్టు తీవ్రంగానే ఆక్షేపించింది. ఫిరాయింపుదారుల మీద వైఖరి ఏమిటో చెప్పండంటూ సుప్రీంకోర్టు ఇప్పటికే మూడు దఫాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని అడిగింది.అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు రీజినబుల్ సమయం అంటే ఎంతో చెప్పాలని కీలక వాఖ్యలు చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి, ఎన్నికల సంఘానికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రీ ద్వారా నోటీసులు జారీచేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది.ఒక పక్క అనుగుచెడిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీని మీనాక్షి మెకానిజం చేస్తుంటే.. మరోపక్క నుంచి రాములమ్మ తోసుకొని వచ్చింది. బీజేపీకి చెందిన రాములమ్మ ఎన్నికల ముందు పార్టీ మారాను అనే ప్రకటన మినహాయిస్తే.. కాంగ్రెస్ పార్టీకి ఆమె చేసిందేముంది?. 15 నెలలుగా పార్టీ కార్యకలాపాలకు దూరంగానే ఉంటున్నారు. కానీ, వరంగల్ జిల్లాలో ఎర్రబెల్లి స్వర్ణ, ఖమ్మం జిల్లాలో విజయాబాయి, అదిలాబాద్ జిల్లా మంచికంటి ఆశమ్మ, సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలో తిరుమలప్రగడ అనూరాధ లాంటివాళ్లు పార్టీ కోసం టికెట్లు త్యాగం చేశారు. అనూరాధ అయితే ఆస్తులు అమ్ముకొని, కేసులకు తట్టుకొని పార్టీ అభ్యర్థిని గెలిపించారు. సునీతా ముదిరాజ్, సరితా యాదవ్, ఆకుల లలిత లాంటివాళ్లు ఉన్నారు. 'ఆడబిడ్డగా వారికి న్యాయం చేయని మీరు తెలంగాణ కాంగ్రెస్‌ను ఇంకేం సంస్కరిస్తారు?' అని మీనాక్షిని తెలంగాణ ప్రజలు అడుగుతున్నారు.ఇక్కడో సందర్భాన్ని గుర్తుచేసుకోవాలి. భారతీయ జనతా పార్టీ రాజకీయ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నదని రాహుల్‌గాంధీ బాధపడ్డారు. 2022లో గోవా రాష్ట్రంలో కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోనే ఉండాలని ప్రమా ణం చేయించారు. హర్యానాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బీజేపీలోకి వెళ్తే, హిమాచల్‌ప్రదేశ్‌లో ఒక రాజ్యసభ సభ్యుడు బీజేపీలోకి వెళ్లినప్పుడు వారి ని డిస్క్వాలిఫై చేయాలని పోరాటం చేశారు. మణిపూర్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే బీజేపీలో చేరితే ఇదే కాంగ్రెస్ పార్టీ న్యాయపోరాటం చేసింది. అప్పుడే పార్టీ ఫిరాయింపులకు సంబంధించి స్పీకర్ మూ డు నెలల్లోనే నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం కీలకమైన తీర్పునిచ్చింది.అంతెందుకు రాహుల్‌గాంధీ పార్లమెంటులో ఫిరాయింపుదార్లను నిరోధించి రాజ్యాంగస్ఫూర్తిని కాపాడుతామని రాజ్యాంగం పట్టుకొని ప్రకటించారు. రాహుల్‌గాంధీ ఆలోచనలకు భిన్నంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్నది. ఫిరాయింపుదార్లకు ప్రభుత్వం సంపూర్ణ మద్దతునిచ్చి సుప్రీంకోర్టు బోనుదాక వెళ్లకుండా కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాహుల్‌గాంధీ రాజకీయ ఆంతరంగిక సభ్యురాలిగా ఆయన స్ఫూర్తిని ఆమె తెలంగాణలో కొనసాగిస్తారా? లేదా ఎప్పటిలాగే రాట్నం తిప్పి నూలు వడికే తన్మయంలో మునిగిపోయి, తనకు ధర్మసూక్ష్మమే శరణ్యం అంటారో?.. లేదా న్యాయశాస్త్ర సూక్ష్మధర్మ విజ్ఞతతో 10 మంది ఎమ్మెల్యేలపై సుప్రీం తీర్పు కంటే ముందే అనర్హత వేటు వేయిస్తారో? ఆలోచించుకోవాలి.రాహుల్‌గాంధీ పార్లమెంటులో ఫిరాయింపుదార్లను నిరోధించి రాజ్యాంగస్ఫూర్తిని కాపాడుతామని రాజ్యాంగం పట్టుకొని ప్రకటించారు. రాహుల్‌గాంధీ ఆలోచనలకు భిన్నంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్నది. ఫిరాయింపుదార్లకు ప్రభుత్వం సంపూర్ణ మద్దతునిచ్చి సుప్రీంకోర్టు బోనుదాక వెళ్లకుండా కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాహుల్‌గాంధీ రాజకీయ ఆంతరంగిక సభ్యురాలిగా ఆయన స్ఫూర్తిని ఆమె తెలంగాణలో కొనసాగిస్తారా?

# ఒకే ఒక్క గ్లాస్ జ్యూస్ దెబ్బకు ఆ సమస్యలన్నీ పరార్

టమాటా అనేది సాధారణంగా ప్రతి ఇంట్లో ఉండే కూరగాయ.. దీనిని కూరగా, చట్నీగా, సలాడ్ కూడా తినడానికి ఇష్టపడతారు. ఇంకా జ్యూస్ ను కూడా తాగుతారు.. టమోటా రుచిలో మంచిగా ఉంటుంది.. దీన్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అందువల్ల, ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో టమోటా రసం తాగడం వల్ల మీకు ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయో తెలుసుకోవడం చాలా ముఖ్యం. టమోటాలలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. ఉదయం ఖాళీ కడుపుతో టమోటా రసం తాగడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు.. టమోటాలు విటమిన్ సి, పొటాషియం, లైకోపీన్, యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం.. ఇవి శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో, రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడతాయి. ఈ విషయంలో, ఆయుర్వేద నిపుణుడు డాక్టర్ కిరణ్ గుప్తా మాట్లాడుతూ.. టమాట రసాన్ని ఖాళీ కడుపుతో తీసుకుంటే.. అది శరీరంలో త్వరగా శోషించబడుతుం దన్నారు.. ఇది జీర్ణవ్యవస్థ, చర్మం, గుండె ఆరోగ్యంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మిమ్మల్ని శక్తివంతంగా ఉంచడమే కాకుండా జీవక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది.టమోటా రసం చర్మ కాంతిని పెంచడంలో.. రక్తపోటును నియంత్రించడంలో, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో కూడా ప్రభావవంతంగా ఉంటుందని డాక్టర్ కిరణ్ గుప్తా అన్నారు. ఇది కడుపునకు తేలికగా ఉంటుంది.. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.. తద్వారా ఆమ్లత్వం, మలబద్ధకం వంటి సమస్యలను తొలగిస్తుంది. అంతేకాకుండా, ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడటం ద్వారా వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తాయి.. మీ చర్మాన్ని యవ్వనంగా, ప్రకాశవంతంగా ఉంచుతాయి. మీరు మీ ఆహారంలో సులభమైన, ఆరోగ్యకరమైనదాన్ని జోడించాలనుకుంటే, ప్రతి ఉదయం టమోటా రసం తాగడం ఒక గొప్ప ఎంపిక.. డయాబెటిక్ రోగులకు ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో టమోటా రసం తాగడం చాలా ప్రయోజనకరంగా ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. టమోటాలలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెరను నియంత్రించడంలో, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. మీరు మెరిసే, ఆరోగ్యకరమైన చర్మం కోరుకుంటే, టమోటా రసం తాగడం ప్రారంభించండి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి ఉంటాయి.. ఇవి చర్మాన్ని దెబ్బతినకుండా కాపాడతాయి.. ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. దీనివల్ల ముడతలు తగ్గి చర్మం మెరుస్తుంది. ఇది చర్మంపై సహజ మాయిశ్చరైజర్‌గా కూడా పనిచేస్తుంది. టమోటా రసం రక్తపోటును నియంత్రించడంలో, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇందులో పొటాషియం, లైకోపీన్ ఉంటాయి.. ఇవి గుండె కండరాలను బలోపేతం చేస్తాయి. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. దీనివల్ల గుండెపోటు, స్ట్రోక్ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. టమోటా రసం శరీరం నుంచి మురికి విషాన్ని తొలగించడంలో సహాయపడుతుంది, శరీరాన్ని మరింత ఆరోగ్యంగా, చురుకుగా ఉంచుతుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు కాలేయం, మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుతాయి.. రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడతాయి. దీనివల్ల శరీరం తాజాగా.. శక్తివంతంగా అనిపిస్తుంది. ప్రతిరోజు ఉదయం ఖాళీ కడుపుతో టమోటా రసం తాగడం వల్ల వ్యాధులతో పోరాడే సామర్థ్యం





పెరుగుతుంది. ఇందులో ఉండే విటమిన్ సి, ఇతర పోషకాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి.. దీని కారణంగా జలుబు, దగ్గు వంటి చిన్న వ్యాధులు సులభంగా రావు. మీరు సులభంగా అనారోగ్యానికి గురైతే, దీన్ని ఖచ్చితంగా మీ ఆహారంలో చేర్చుకోండి..

## బాదం ఎక్కువగా తింటే ఇన్ని కష్టాలా?



డ్రైఫ్రూట్స్‌లలో అగ్రభాగంలో నిలుస్తుంది బాదం.. ఇందులో మన ఆరోగ్యానికి అవసరమైన అనేక రకాలైన ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. బాదం పప్పును నానబెట్టి తినడం వల్ల శరీరానికి ఎంతో మేలు జరుగుతుంది. అయితే, ఎన్నో లాభాలున్నప్పటికీ బాదం పప్పును కొందరు తినకూడదని వైద్య ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అధిక రక్తపోటు కారణంగా హార్ట్ ఎటాక్, హార్ట్ స్ట్రోక్ వంటి ప్రాణాంతక సమస్యల్ని కలిగిస్తుంది. అయితే మీరు కూడా హైబీపీ పేషెంట్ అయితే మాత్రం బాదం పప్పును తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా బీపీ మందులను వాడుతూ బాదం పప్పులను తినడం చాలా డేంజర్ అంటున్నారు. కిడ్నీ స్టోన్స్ ఉన్నవారు కూడా బాదంపప్పులు తినడం మంచిది కాదు. వీటిలో ఆక్సలేట్ సమ్మేళనం ఎక్కువగా ఉంటుంది. ఇది మూత్రపిండాల్లోకి చేరితే కాలుష్యం పేరుకుపోయి రాళ్లుగా ఏర్పడతాయి. అలానే కిడ్నీ స్టోన్స్ ఉన్నప్పుడు వీటిని తింటే అప్పటికే రాళ్లు ఉంటే వాటి పరిమాణం పెరిగే అవకాశం లేకపోలేదు. మైగ్రేన్ తో బాధపడేవారు బాదం తినకూడదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇందులో విటమిన్ ఈ అధికంగా ఉంటుంది. మైగ్రేన్ లేదా తలనొప్పి ఉన్నప్పుడు బాదం తింటే ఈ సమస్య మరింత పెరుగుతుంది. మైకం, వికారం, వాంతులు, అలసట వంటి సమస్యలను కలిగిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అధిక బరువు లేదా ఉబకాయ సమస్యతో బాధపడేవారు సైతం బాదాం పప్పుల జోలికి పోకూడదు. బాదం పప్పులో కేలరీలు సంతృప్త కొవ్వులు ఎక్కువగా ఉంటాయి ఇవి త్వరగా బర్న్ కావు దీంతో వీటిని ఎక్కువగా తినడం వల్ల బరువు మరింత పెరిగే ప్రమాదం ఉంది అందుకే వీటిని ఎక్కువగా తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఈరోజుల్లో చాలామంది అజీర్తి కడుపునొప్పి ఉబ్బరం గ్యాస్ వంటి సమస్యలతో బాధపడుతున్నారు ఇలాంటి వాళ్లు బాగా ఎక్కువగా తినకూడదు. బాదంపప్పులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా ఇవి వేడి స్వభావాన్ని కలిగి ఉంటాయి. వీటిని తినడం వల్ల కడుపులో గందరగోళం ఏర్పడే అవకాశం ఉంది. కడుపునొప్పి గ్యాస్ సమస్యలు మరింత తీవ్రమయ్యే ఛాన్స్ ఉంది.

## మఖానా అతిగా తింటున్నారా?



నేటి యుగంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటారు. కరోనా కాలంలో మన ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల కలిగే పరిణామాలను మనమందరం అనుభవించాము. అందువల్ల, ఇప్పుడు ప్రజలు తమ ఆహారంలో నిజంగా వారికి ప్రయోజనం చేకూర్చే వాటిని మాత్రమే చేర్చుకుంటున్నారు. వీటిలో ఒకటి మఖానా. ఇందులో ఫైబర్, కాల్షియం, ఐరన్, కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది రుచిని మాత్రమే కాకుండా ఆరోగ్యాన్ని కూడా ఇస్తుంది. మఖానాలో ఎక్కువ ఫైబర్ ఉండటం వల్ల జీర్ణ సమస్యలు రావచ్చు. ఎక్కువగా తింటే కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యలు వస్తాయి. మధుమేహం ఉన్నవారు మఖానాను తినే ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గించవచ్చు. మఖానాలో ఎక్కువ పరిమాణంలో పొటాషియం ఉంటుంది. దీనిని ఎక్కువగా తింటే కిడ్నీ సంబంధిత సమస్యలు రావచ్చు. కొంతమందికి మఖానా తినడం వల్ల అలర్జీ రావచ్చు. చర్మంపై దద్దుర్లు లాంటి సమస్యలు కనిపించవచ్చు. తామర గింజలను అధికంగా తీసుకోవడం వల్ల ఎముకలు మరియు శరీరంలోని ఇతర భాగాలలో కాల్సిఫికేషన్ పెరుగుతుంది. దీనివల్ల దంత గాయాలు, చర్మపు దద్దుర్లు, మూత్రపిండాల్లో రాళ్లు మరియు కరోనరీ ఆర్టరీ వ్యాధి వచ్చే ప్రమాదం పెరుగుతుంది. మఖానాలో పొటాషియం ఉంటుంది. కానీ ప్యాక్ చేసిన మఖానాలో అదనపు ఉప్పు ఉంటుంది.

## ఒమేగా-3 సప్లిమెంట్లు ఎక్కువగా వాడేస్తున్నారా..



వైద్యుల సలహా లేకుండానే ఒమేగా 3 వంటి సప్లిమెంట్ల వాడకం ఎక్కువవుతుంది. ఇవి తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలున్నాయి. రోజంతా యాక్టివ్ గా ఉండటం, చర్మం కాంతివంతంగా అవ్వడం, జుట్టుకు పోషణనివ్వడం వంటి వాటికి ఇవి బాగా పనిచేస్తాయి. అందుకని వీటిని ఎక్కువగా వాడేస్తుంటారు. అలాగే ఒమేగా 3 లభించే ఆహారాల్ని కూడా ఎక్కువగా తీసుకుంటారు. వీటి వల్ల మీ శరీరంలో కలిగే ప్రమాదాలను అంచనా వేయకపోవడం భారీ నష్టాన్ని కలుగజేయవచ్చు. ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు మీ శరీరం సొంతంగా ఉత్పత్తి చేయలేని ముఖ్యమైన కొవ్వులను భర్తీ చేస్తుంటాయి. అంటే మీరు వాటిని మీ ఆహారం లేదా సప్లిమెంట్ల రూపంలో తీసుకోవాల్సి ఉంటుంది. ఈ ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెల్లో మంటను తగ్గించడం, రక్తపోటును నియంత్రించడం, కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరచడం వంటి కీలక బాధ్యతను నిర్వహిస్తాయి. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఒమెగా 3 ఫ్యాటీ ఆసిడ్స్‌ది కీలక పాత్ర అని చెప్పుకోవాలి. అవి మెదడు పనితీరుకు కూడా మెరుగుపరుస్తుంటాయి. ఆరోగ్యకరమైన కణ త్వచాలను ప్రోత్సహిస్తాయి. కంటి ఆరోగ్యానికి కాపాడటంలో ఇవెంతో ముఖ్యమైనవి. ఒమేగా-3లు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో, ఆర్థరైటిస్ వంటి దీర్ఘకాలిక పరిస్థితుల ప్రమాదాన్ని తగ్గించడంలో, మానసిక శ్రేయస్సుకు కూడా దోహదం చేస్తాయి. ఎప్పుడూ నిరాశ, ఆందోళన వంటి భావోద్వేగాలను నియంత్రించలేక బాధపడుతున్న వారికి కూడా ఇవెంతో గొప్పగా ఉపయోగపడుతుంటాయి. ఒమెగా 3 కొవ్వులు లభించే ఆహారాలు చాలానే ఉన్నాయి. అందులో సాల్మన్ సార్డిన్స్, ట్రౌ చేపల నుంచి వచ్చే కొవ్వుల్లో ఇవి ఎక్కువగా ఉంటాయి. చేపల నుంచే కాకుండా జంతువల నుంచి కూడా ఈ ఆమ్లాలు లభిస్తాయి. అంటే చియా సీడ్స్, అవిసె గింజలు, వాల్ నట్స్, అల్ఫా లినోలెనిక్ ఆమ్లం రూపంలో ఒమెగా 3 అందుతుంది. జనపనార గింజలు, ఎడామామ్, కొన్ని ఆల్గే ఆధారిత సప్లిమెంట్లు కూడా ఈ లిస్టులో ఉన్నాయి. వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల సహజంగానే మీకు గుండె, మెదడుతో పాటు మొత్తం ఆరోగ్యానికి అవసరమైన ఒమేగా 3 ఆమ్లాలు ప్రయోజనాలిస్తాయి. అయితే వీటిని ఎక్కువ మొత్తంలో తీసుకుంటే ఎన్నో రకాల సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉన్నాయి అవేంటో తెలుసుకోండి. ఒమెగా 3 యాసిడ్లు లభించే ఆహార పదార్థాలు లేదా సప్లిమెంట్లను ఎక్కువగా తీసుకుంటే అంతే మొత్తంలో మీకు సైడ్ ఎఫెక్ట్స్ ను కలిగించే ప్రమాదం కూడా ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సప్లిమెంట్లను ముఖ్యంగా చేప నూనెను ఉపయోగించి తయారు చేస్తారు. ఇవి రక్తాన్ని పలుచగా చేసే లక్షణాన్ని కలిగి ఉంటాయి. మీ గుండె ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ వీటిని దీర్ఘ కాలంగా వాడటం లేదా ఆహారం ద్వారా తీసుకోవడం వల్ల రక్తం పలుచబడి రక్తస్రావం అయ్యే ప్రమాదం ఉంది. గాయాలైనప్పుడు రక్తం గడ్డకట్టకుండా ప్రమాదాన్ని తెస్తుంది. సర్జరీల వంటివి చేసేటప్పుడు కూడా ఇందుకు సంబంధించిన సైడ్ ఎఫెక్ట్స్ కలుగజేసే ప్రమాదం ఉంది. ఇప్పటికే మీరు రక్తపోటుకు సంబంధించిన మందులు వాడుతూ ఉంటే వీరు వైద్యుల సలహా తీసుకోకుండా ఒమెగా 3ని అధికంగా వాడకూడదు. వీటి వల్ల జీర్ణవ్యవస్థంలో అసౌకర్యం కలుగుతుంది. కడుపు ఉబ్బరంగా అనిపించడం, కడుపు నొప్పి కలుగుతాయి. కొందరిలో వీటి వల్ల త్రేన్పులు వస్తుంటాయి. వాటి ద్వారా నోటి నుంచి దుర్వాసన రావచ్చు. ఇవి రక్తపోటును అదుపు చేయగలవు. కానీ అధికంగా తీసుకుంటే మాత్రం కచ్చితంగా సైడ్ ఎఫెక్ట్స్ ను కూడా ఇస్తాయి. దీని వాడకం ఎక్కువైతే హైపోటెన్షన్, మైకం, మూర్ఛ లేదా తేలికపాటి తలనొప్పి వంటి లక్షణాలు కూడా కలుగుతాయి.

## పరగడుపున బొప్పాయి తింటున్నారా?

బొప్పాయి, ఒక రుచికరమైన, పోషకమైన పండు. బొప్పాయిలో విటమిన్ ఎ, విటమిన్ సి, ఫైబర్, పపైన్ వంటి ఎంజైమ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి బొప్పాయి ఎంతగానో మేలు చేస్తుంది. పండిన బొప్పాయిని నేరుగా తినవచ్చు. బొప్పాయిలో ఉండే పపైన్ అనే ఎంజైమ్ ఆహారాన్ని జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. బొప్పాయిలో ఉండే విటమిన్ ఎ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. బొప్పాయిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. బొప్పాయిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి. బొప్పాయిలో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది, ఇది ఆహారాన్ని జీర్ణం చేయడానికి సహాయపడుతుంది. ఇది మలబద్ధకం, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలను తగ్గిస్తుంది. బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది, ఇది రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. ఇది ఇన్ఫెక్షన్ల నుంచి



రక్షిస్తుంది. బొప్పాయిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. క్యాలరీలు కూడా తక్కువగా ఉంటాయి. బొప్పాయిలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ ఉంటాయి, ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి. రక్త ప్రసరణను కూడా మెరుగుపరుస్తుంది. బొప్పాయిలో విటమిన్ ఎ, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడతాయి. చర్మ సౌందర్యాన్ని మెరుగుపరుస్తుంది. బొప్పాయిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వాపును తగ్గించడంలో సహాయ పడతాయి. బొప్పాయిలో విటమిన్-సీ, విటమిన్-ఈ, బేటా కెరోటిన్ పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి మీ కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతాయి. బొప్పాయిలో చక్కెర తక్కువగా ఉంటుంది. ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలో హఠాత్తుగా పెరగకుండా ఉంటాయి.

# బడ్జెట్‌లో కొత్త ఆదాయ పన్ను చట్టం?




నరేంద్ర మోదీ సర్కార్ మరో విప్లవాత్మక చర్యలకు శ్రీకారం చుట్టబోతున్నదా.. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తున్నది. ఆరు దశాబ్దాల క్రితం రూపొందించిన ఆదాయపు పన్ను చట్టాన్ని మార్చే దిశగా చర్యలకు ఉపక్రమించినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. ఇందుకు సంబంధించి వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టనున్న సార్వత్రిక బడ్జెట్‌లో ప్రత్యేక బిల్లును ప్రవేశపెట్టేయోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తున్నది. రెండో విడత సమావేశాల్లో ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టనున్నారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈసారి బడ్జెట్ సెషన్‌లో కొత్త ఆదాయపు పన్నుకు సంబంధించి బిల్లును ప్రవేశపెడుతాం. ఇది పూర్తిగా కొత్త చట్టం. ప్రస్తుతం ఉన్న చట్టాన్ని సవరించేయోచన లేదు. ప్రస్తుతం ఇందుకు సంబంధించి ముసాయిదాను న్యాయమంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నదని అధికారులు వెల్లడించారు. ఈ నూతన ఆదాయ పన్ను చట్టం, 1961ని గడిచిన ఆరు నెలలుగా సమీక్షించి చివరకు పాత చట్టాన్ని మరింత సులభతరం చేస్తూ, నిబంధనలు అందరికీ అర్థమయ్యేలా ఈ కొత్త చట్టాన్ని తెస్తున్నారు. ఈ చట్టం ప్రకారం పేజీలను 60 శాతం తగ్గనున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్..2025–26 ఆర్థిక సంవత్సరానికిగాను సార్వత్రిక బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోతున్నారు. ఇందుకు సంబంధించి 6,500 మంది సూచనలు ఆధారంగా ఈ నూతన చట్టాన్ని రూపొందించినట్లు చెప్పారు.

# ఈపీఎఫ్ సేవలు సరళతరం

## ఇక సులభంగా ఆన్‌లైన్‌లో ఉద్యోగుల వ్యక్తిగత వివరాలను సవరించుకునే అవకాశం




పీఎఫ్ చందాదారులకు ఉద్యోగ భవిష్యనిధి సంస్థ ఈపీఎఫ్‌వో శుభవార్తను అందించింది. పీఎఫ్ చందాదారులు తమ పేర్లను, పుట్టిన తేదీ తదితర వివరాలను మార్చుకోవడాన్ని మరింత సులభతరం చేసింది. ఇకపై యజమాని, ఈపీఎఫ్‌వో ఆమోదం అవసరం లేకుండానే ఆన్‌లైన్‌లో సులువుగా మార్చుకునే వీలు కల్పించింది. ఈ–కేవైసీ పూర్తి చేసిన ఈపీఎఫ్ ఖాతాలను యజమాని జోక్యం లేకుండానే ట్రాన్స్‌ఫర్ చేసుకునే మరో సదుపాయాన్ని శనివారం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నూతన సేవలను కేంద్ర కార్మికత మంత్రి మన్‌సుఖ్ మాండవీయా ప్రారంభించారు. ఈపీఎఫ్‌వో చందాదారులకు సంబంధించి వ్యక్తిగత వివరాలు పేరు, పుట్టిన తేదీ, తండ్రి/తల్లి పేరు, వైవాహిక స్థితి, జీవిత భాగస్వామి పేరు, ఉద్యోగంలో చేరిన తేదీ, ఉద్యోగం వీడిన తేదీ వంటి వివరాలు ఇక నుంచి సులభంగా మార్చుకోవచ్చును. 2017 అక్టోబర్ 1 తర్వాత జారీ అయిన ఈపీఎఫ్‌వో చందాదారులు ఈ కొత్త సదుపాయాన్ని వినియోగించుకోవచ్చును. ఇందుకోసం ఎలాంటి డాక్యుమెంట్లు సమర్పించాల్సిన అవసరం లేదు. అలాగే అంతకుముందు ఉన్న చందాదారులు ఈపీఎఫ్ ఆమోదం అవసరం లేకుండానే యాజమాన్యమే అవసరమైన మార్పులు చేసుకునే వెసులుబాటు ఉన్నది. ఇందుకు అవసరమైన డాక్యుమెంట్లను కూడా తగ్గించినట్లు పేర్కొంది. ఈపీఎఫ్‌వో చందాదారుల్లో 27 శాతం మంది ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని, వీటిని సులభతరంగా వ్యక్తిగత వివరాలు సవరించుకోవాలనే ఉద్దేశంతో ఈ నూతన సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు మాండవీయా తెలిపారు. ఉద్యోగులు తమ పనిభారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, ఈ సమయంలోనూ ఈపీఎఫ్‌లో మార్పులు చేయడానికి ఆఫీసుల చుట్టు తిరగాల్సి వస్తున్నదని, ఈ భారం నుంచి తగ్గించాలని వచ్చిన విజ్ఞప్తులతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. మరోవైపు, ఆధార్‌తో లింక్ చేయని పీఎఫ్ ఖాతాల్లో మార్పులు చేయాలంటే డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 8 లక్షలకు పైగా రిక్వెస్ట్‌లు వచ్చాయని, వీటిలో 40 శాతం సమస్యలను ఐదు రోజుల్లో పరిశీలించగా, 47 శాతం రిక్వెస్ట్‌లు 10 రోజుల్లో పూర్తైనట్లు తెలిపారు. ఈ తాజా నిర్ణయంతో 45 శాతం మందికి తక్షణమే ఊరట లభించనుండగా, మరో 50 శాతం కరెక్షన్లు యజమాని దగ్గర పరిష్కారం కానున్నాయి.

# కొటక్ బ్యాంక్ లాభం 4,701 కోట్లు




ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ సేవల సంస్థ కొటక్ మహీంద్రా బ్యాంక్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.4,701 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభం ఆర్జించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.4,265 కోట్ల లాభంతో పోలిస్తే 10.22 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.14,096 కోట్ల నుంచి రూ.16,050 కోట్లకు చేరుకున్నట్లు, అలాగే నిర్వహణ ఖర్చులు కూడా రూ.9,530 కోట్ల నుంచి రూ.10,869 కోట్లకు ఎగబాకాయి. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ స్వల్పంగా పెరిగి 1.49 శాతం నుంచి 1.50 శాతానికి చేరుకున్నాయి. మొండి బకాయిలను పూడ్చుకోవడానికి బ్యాంక్ రూ.794 కోట్ల నిధులను వెచ్చించింది. క్రితం ఏడాది కేటాయించిన రూ.660 కోట్లతో పోలిస్తే భారీగా పెరిగాయి.

# ప్రపంచంలో తొలి సీఎన్‌జీ స్కూటర్



ప్రపంచంలో తొలి సీఎన్‌జీ స్కూటర్ అందుబాటులోకి రాబోతున్నది. దేశీయ ఆటోమొబైల్ దిగ్గజాల్లో ఒకటైన టీవీఎస్..జూపిటర్ సీఎన్‌జీ మాడల్‌ను ఢిల్లీలో జరుగుతున్న భారత్ మొబిలిటీ ఎక్స్‌పో 2025లో ప్రదర్శించింది. జూపిటర్ 125 సీఎన్‌జీ పేరుతో పిలవబడే ఈ స్కూటర్ కిలో సీఎన్‌జీకి 84 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నది. సీఎన్‌జీ ట్యాంక్‌తోపాటు రెండు లీటర్ల పెట్రోల్ ట్యాంక్‌తో ఈ స్కూటర్‌ను తీర్చిదిద్దింది. 124.8 సీసీ సామర్థ్యంతో రూపొందించిన ఈ స్కూటర్ గంటకు 80 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్నది.

# రూపాయి పతనం ఆగేదెక్కడ..?



రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే భారీగా క్షీణించడం ఆర్థిక వ్యవస్థపై విస్తృతమైన ప్రభావాన్ని చూపుతున్నది. 2025, జనవరి 13న రూపాయి విలువ 86.62గా నమోదు కావడం రెండేండ్ల అత్యల్ప స్థాయిని సూచిస్తున్నది. ఈ పరిస్థితి రూపాయి బలహీనతను, అంతర్జాతీయ పరిస్థితుల్లో మార్పులను ప్రతిబింబిస్తున్నది. అమెరికా ఆర్థిక వ్యూహాలు, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల పెంపు ప్రభావంతో డాలర్ బలపడింది. డాలర్ ఇండెక్స్ 110 స్థాయిని దాటింది. అమెరికా ఎన్నికల అనంతరం డాలర్ డిమాండ్ పెరగడం రూపాయి పతనానికి కారణమైంది. ముడి చమురు ధరల పెరుగుదల మరో కారణంగా చూడవచ్చు. బ్రెంట్ క్రూడాయిల్ ధర 80 డాలర్లకు చేరడం రూపాయి విలువపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నది. ఫలితంగా భారత్ వంటి చమురు దిగుమతిదారులపై అధిక భారం పడుతున్నది. భారత మార్కెట్లలో నెగెటివ్ సెంటిమెంట్ పెరగడంతో విదేశీ పెట్టుబడులు తగ్గడం కూడా రూపాయి పతనానికి మరో కారణం అనుకోవచ్చు. రూపాయి పతనంతో సామాన్య ప్రజలపై భారం పడుతున్నది. పెట్రోల్, డీజిల్ ధరలు మరింత పెరిగే అవకాశం ఉన్నది. దిగుమతులతో సంబంధమున్న వస్తువుల ధరలు అధికమవుతాయి. విదేశీ విద్య భారంగా మారుతుంది. ఎగుమతులపై రూపాయి పతనం ప్రభావం చూపుతుంది. ఎగుమతులకు కొంతకాలం మద్దతు అందించినా, దీర్ఘకాలంలో దిగుమతుల వ్యయాన్ని తగ్గించేందుకు తగిన చర్యలు తీసుకోవడం అవసరం. రూపాయి పతనం ఆర్థిక వ్యవస్థపై నేరుగా ప్రభావం చూపుతుంది. విదేశీ మారక ద్రవ్య నిల్వలు తగ్గిపోతాయి. పరిశ్రమలపై ప్రభావం చూపుతుంది. చమురు ఆధారిత పరిశ్రమలు, దిగుమతి వ్యాపార సంస్థలు నష్టాల బారినపడే అవకాశం ఉంటుంది. రూపాయి విలువ స్థిరీకరణ కోసం ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్లో ఆర్బీఐ జోక్యం చేసుకోవాలి. వడ్డీ రేట్లను సర్దుబాటు చేయడం ద్వారా ద్రవ్యోల్బణ నియంత్రణ చేపట్టాలి. భారతీయ ఉత్పత్తుల పోటీదనాన్ని పెంచేందుకు విధానాలు అమలు చేయడం, కొత్త అంతర్జాతీయ మార్కెట్లను అన్వేషించడం, ఎగుమతులకు ప్రోత్సాహం అందించడం వంటి చర్యలు సానుకూల ఫలితాలను అందిస్తాయి. అవసరమైన వస్తువుల స్థానిక ఉత్పత్తిని పెంచడం, దిగుమతులను తగ్గించడం, స్వదేశీ చమురు, గ్యాస్ వనరుల శోధన, వాడకం పెంపు వంటి చర్యలు చేపట్టడం వలన రూపాయి పతనాన్ని నిలువరించవచ్చు . మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడం, ప్రైవేట్, ప్రభుత్వ రంగాలలో స్వదేశీ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా పతనాన్ని అడ్డుకోవచ్చు. రూపాయి పతనం భారత ఆర్థిక పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపుతున్నప్పటికీ, సమర్థమైన వ్యూహాలను అమలు చేయడం ద్వారా దీన్ని అదుపులోకి తేవడం సాధ్యమే. సత్వర చర్యలతో పాటు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపాయి విలువను స్థిరంగా ఉంచడానికి సహాయపడతాయి. భారత ప్రభుత్వం, ఆర్బీఐ కలసి సమన్వయంతో చర్యలు తీసుకుంటే, రూపాయి పతనాన్ని ఆపొచ్చు. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చు.

# ప్రమాదంలో ప్రభుత్వ బ్యాంకులు




ప్రభుత్వ బ్యాంకులు ప్రమాదంలో పడ్డాయి. రాష్ట్రాలను, ఆయా శాఖల నిపుణులను, పార్లమెంటరీ చర్చలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నది నిజం. ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నా తొలుత పెద్ద నోట్లను రద్దుచేశారు. దీనివల్ల ఏ లక్ష్యమూ నెరవేరకపోగా, సన్న, చిన్న వ్యాపారులు, రైతులు, కూలీలు దారుణంగా నష్టపోయారు. దేశ ఆర్థికవ్యవస్థ కుంగిపోయింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టాయి. దేశ ఆహార భద్రతకు ప్రమాదమని, రైతులు, వ్యవసాయ నిపుణులు, ప్రతిపక్షాలు గగ్గోలు పెట్టినా పార్లమెంటులో చర్చకు పెట్టకుండానే కేంద్ర ప్రభుత్వం అప్పట్లో వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చింది. వందలమంది అన్నదాతలు చనిపోయాక కానీ ప్రభుత్వం వెనకడుగు వేయలేదు. ఆర్థిక అసమానతలకు, సంపద కేంద్రీకరణకు, కార్పొరేట్ల గుత్తాధిపత్యానికి దారి తీస్తుందని నిపుణులు నెత్తీనోరు బాదుకున్నా ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలకు, లీజులకు కేంద్రం గేట్లు తెరిచింది. దేశ ఆర్థిక వ్యవస్థకే పెను ప్రమాదమని ప్రపంచబ్యాంకు, భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) హెచ్చరిస్తున్నా బ్యాంకుల ప్రైవేటీకరణకు పూనుకొన్నది. స్టేట్‌బ్యాంక్, యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లను మాత్రం (ప్రస్తుతానికి) ఉంచి మిగిలిన ప్రభుత్వ బ్యాంకులన్నింటినీ కార్పొరేట్లకు అప్పగించబోతున్నది. ఇది దేశానికి దురదృష్టకరం. ఆర్థిక సంక్షోభాల బారిన దేశం పడకుండా బ్యాంకులు ఎన్నోసార్లు కాపాడాయి. 1990 నాటి ఆసియా సంక్షోభం, 1990–2000 నాటి లాటిన్ అమెరికా, జపాన్ సంక్షోభాల నుంచి ఆయా దేశాలను కాపాడింది బ్యాంకులే. ప్రపంచబ్యాంకు నివేదిక 2013 ప్రకారం 2007–08 నాటి ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించడంలో భారతదేశం, చైనా ప్రభుత్వ బ్యాంకులు గణనీయమైన కృషి చేశాయి. ప్రభుత్వ ప్రాధాన్యాలకు అనుగుణంగా వ్యవసాయంతోపాటు చిన్న, మధ్య తరగతి పరిశ్రమలకు గణనీయంగా నిధులు అందించాయి. నాడు ప్రభుత్వ బ్యాంకులన్నీ 100 శాతం లక్ష్యాలను నెరవేర్చడం వాటి ఘన విజయమే. భారత ఆర్థిక వ్యవస్థను కాపాడిన ప్రభుత్వ బ్యాంకులను ఆదర్శంగా తీసుకుని అమెరికా సహా పలు దేశాలు తమ బ్యాంకుల్లో ప్రభుత్వ వాటాలను గణనీయంగా పెంచుకున్నాయి. 1947 నుంచి 1969 వరకు అప్పటి ప్రైవేటు బ్యాంకులు అన్నదాతలకు అందించిన రుణం కేవలం రూ.100 కోట్లు. బ్యాంకుల జాతీయీకరణ తర్వాత 1969 నుంచి 2020 వరకు వ్యవసాయానికి బ్యాంకులు అందించిన రుణం రూ. 15 లక్షల కోట్లు. నగరాలు, పట్టణాల్లో మాత్రమే ప్రైవేటు బ్యాంకులు సేవలు అందిస్తే, బస్సు కూడా తిరగని మారుమూల పల్లెల్లోనూ ప్రభుత్వ బ్యాంకులు శాఖలు తెరిచి రైతులు, వ్యాపారులకు రుణాలు అందిస్తూ గ్రామీణుల ప్రగతికి బాటలు వేస్తున్నాయి. అంతెందుకు, ప్రభుత్వం గర్వంగా చెప్పుకొనే జనధన్ ఖాతాల్లో 97 శాతం ప్రభుత్వ బ్యాంకుల్లో ఉన్నవే. ప్రపంచంలోని టాప్‌టెన్ కుబేరుల్లో ఐదుగురు భారతీయులే ఉన్నారు. కానీ వాళ్లలో ఒక్కరి డిపాజిట్లు కూడా ప్రభుత్వ బ్యాంకుల్లో లేవన్నది నిజం. ప్రస్తుతం ప్రభుత్వ బ్యాంకుల్లో ఉన్న రూ.45 లక్షల కోట్ల డిపాజిట్లన్నీ సామాన్య ప్రజలవే. అలాంటి సామాన్యుల డిపాజిట్లకు భద్రత కల్పించే ఎఫ్ఆర్‌డీఐ చట్టాన్ని సడలించి ఆ సొమ్మును కూడా కార్పొరేట్ల రుణమాఫీకి తరలించేందుకు కేంద్రం యత్నించింది. అయితే, పెల్లుబికిన ప్రజా వ్యతిరేకతతో ఆ తర్వాత వెనుకడుగు వేసింది. రిజర్వు బ్యాంక్ ఏర్పడిన తర్వాతి నుంచి 1969 వరకు 1500కుపైగా ప్రైవేటు బ్యాంకులు మూతపడ్డాయి. ఇటీవలి కాలంలో గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్, లక్ష్మీ విలాస్ వంటి బ్యాంకులు చేతులెత్తేశాయి. దీంతో డిపాజిటర్లు దారుణంగా నష్టపోయారు. అదే సమయంలో ప్రభుత్వ బ్యాంకులు లాభాల బాటలో పయనిస్తున్నాయి. 2009–10 నుంచి 2019–20 మధ్య ప్రభుత్వ బ్యాంకులు రూ. 14,53,341 కోట్లు ఆర్జించాయి. ఇలా లాభాల్లో ఉన్న బ్యాంకులను ప్రైవేటీకరిస్తే కార్పొరేట్లకే లాభం తప్ప దేశానికి ఒరిగేదేమీ ఉండదు. ప్రభుత్వ బ్యాంకుల్లోని మొండి బకాయిలన్నీ కార్పొరేట్ సంస్థలవే కావడం గమనార్హం. ప్రభుత్వ పెద్దల సిఫారసుతో రుణాలు పొంది బ్యాంకులకు వేలకోట్లు ఎగనామం పెట్టింది ఇవే. ఇలాంటి ఎగవేతదారులకే కేంద్రం రూ. 7.89 లక్షల కోట్లు మాఫీ చేసింది. నిజానికి పెద్ద బ్యాంకులతోనే దేశానికి అసలు ముప్పు పొంచి ఉన్నది. చిన్న చిన్న బ్యాంకులను విలీనం చేసి పెద్ద బ్యాంకులను చేయాలనుకుంటున్న కేంద్రం ఈ విషయమై ఆలోచించాలి. దీనివల్ల వేలమంది ఉద్యోగాలు కోల్పోతారు. దీనివల్ల మరో ముప్పు ఏంటంటే.. ఎంతపెద్ద బ్యాంకు కుప్పకూలితే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ అంత భారీగా నష్టపోతుందని ఆర్థికరంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. 2007–08లో అమెరికా, యూరప్ దేశాల్లోని అతిపెద్ద బ్యాంకులు కుప్పకూలడం వల్లే ఆ దేశాల ఆర్థిక వ్యవస్థలు కుదేలైనట్టు ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అప్పట్లో చెప్పారు. పారిశ్రామికవేత్తలకు బ్యాంకు లు పెట్టుకునేందుకు లైసెన్సులు ఇస్తామని ఆర్బీఐ–ఐడబ్ల్యూజీ కమిటీ ప్రకటించింది. ఈ నిర్ణయాన్ని కమిటీలోని 9/10 మంది వ్యతిరేకించినా కేంద్రం పట్టించుకోలేదు. బ్యాంకింగ్ రంగం పారిశ్రామికవేత్తల వశమైతే అది దేశానికే పెను ప్రమాదమన్న వాస్తవాన్ని గుర్తించాలి. అప్పట్లో ఇలాంటి చర్చే అమెరికాలోనూ జరిగినా ఆ తర్వాత వాస్తవాన్ని గుర్తించి ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. 1930 నుంచి 30 ఏండ్లపాటు విజయవంతంగా పనిచేస్తున్న ప్రభుత్వ బ్యాంకును 1968లో అమెరికా ప్రైవేటీకరించింది. ఈ బ్యాంకుతోపాటు మరో ప్రైవేటు బ్యాంకు కుప్పకూలడం వల్లే అమెరికా ఆర్థిక వ్యవస్థ అప్పట్లో అంతగా కుదేలైంది. ఈ రెండు బ్యాంకుల నిర్వాకం వల్ల 5.4 ట్రిలియన్ డాలర్లను అమెరికన్లు కోల్పోయారు. ఈ బ్యాంకులను తిరిగి గాడినపెట్టేందుకు రెండుసార్లు బెయిలవుట్ ప్రకటించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో గత్యంతరం లేక తిరిగి వాటిని జాతీయం చేసింది. కాబట్టి ఇవన్నీ చూసైనా ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణను కేంద్రం ఉపసంహరించుకోవాలి.

# రెండోరోజూ అదే జోష్ ఆటో ఎక్స్‌పోలో కొనసాగుతున్నఈవీల జోరు










దేశీయ ఆటోమొబైల్ ఎక్స్‌పోలో ఈవీల జోరు కొనసాగుతున్నది. వరుసగా రెండో రోజు శనివారం కూడా ప్రధాన ఆటోమొబైల్ సంస్థలతోపాటు చిన్న స్థాయి సంస్థలు కూడా పలు ఈవీలను ప్రదర్శించాయి. ఈసారి జరుగుతున్న ఆటోమొబైల్ ఎక్స్‌పోలో ఈవీలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చాయి కంపెనీలు. సోలార్‌తో నడిచే ఈవీతోపాటు ప్రీమియం ఈవీ కార్లు, కమర్షియల్ వాహనాలు, ట్రక్కులు, స్కూటర్లు, చిన్న స్థాయి కమర్షియల్ వాహనాలతో ఆటోమొబైల్ ఎగ్జిబిషన్ కళకళలాడింది.

### సోలార్‌తో నడిచే ఈవీ

ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. తాజాగా సోలార్‌తో నడిచే ఎలక్ట్రిక్ వాహనాన్ని దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది వావే మొబిలిటీ. ఈవా పేరుతో విడుదల చేసిన ఈ కారు రూ.3.25 లక్షలు మొదలుకొని రూ.6 లక్షల గరిష్ఠ ధరతో లభించనున్నది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. ఈ సందర్భంగా కంపెనీ సీవోవో విలాస్ దేశ్‌పాండే మాట్లాడుతూ..సోలార్‌తో నడిచే ఈ వాహనానికి దేశీయంగా డిమాండ్ ఉంటుందని ఆశిస్తున్నట్లు, వచ్చే ఏడాది మధ్య నుంచి కమర్షియల్ ఉత్పత్తిని ప్రారంభించాలనుకుంటున్నట్లు చెప్పారు. ఈ వాహనాన్ని బుకింగ్ చేసుకున్న కస్టమర్లు ఇంచుమించు రెండేండ్లు వేచిచూడాల్సి ఉంటుంది. వచ్చే ఏడాది చివరి నుంచి డెలివరీ చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ వాహనాలు కేవలం పుణె, బెంగళూరు నగరాల్లో మాత్రమే విక్రయించనున్నట్లు చెప్పారు. మూడు రకాల్లో నివా, స్టెల్లా, వెగా పేర్లతో లభించనున్న ఈ కారు ఈ నెల చివరి నుంచి ముందస్తు బుకింగ్‌లు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

### విన్‌ఫాస్ట్ ప్రీమియం ఈవీ కార్లు

వియత్నాంకు చెందిన ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ విన్‌ఫాస్ట్ ఆటో..దేశీయ మార్కెట్లోకి రెండు ప్రీమియం ఎలక్ట్రిక్ కార్లను విడుదల చేయడానికి సిద్ధమైంది. ఈ ఏడాది చివర్లో అందుబాటులోకి రానున్న వీఎఫ్ 7, వీఎఫ్ 6 మాడళ్లు కస్టమర్ల అభిరుచికి తగ్గట్టుగా డిజైన్ చేసినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ కార్లను తయారు చేయడానికి తమిళనాడులో 500 మిలియన్ డాలర్ల పెట్టుబడితో ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు విన్‌ఫాస్ట్ ఆసియా సీఈవో ఫామ్ సన్హా చౌ తెలిపారు. ఈ ఏడాది చివరినాటికి అందుబాటులోకి రానున్న ఈ ప్లాంట్‌తోపాటు కార్లను కూడా ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు.

### మోంత్రా ఎలక్ట్రిక్ కమర్షియల్ వాహనాలు

దేశీయ మార్కెట్లోకి ఎలక్ట్రిక్ చిన్న కమర్షియల్ వాహనాలతోపాటు మూడు చక్రాల వాహనాలను సైతం అందుబాటులోకి తీసుకొచ్చింది మోంత్రా ఎలక్ట్రిక్. 3.5 టన్నుల సరుకును తీసుకెళ్లే ఈ ఎవియేటర్ కమర్షియల్ వాహనాన్ని ఆటో ఎక్స్‌పోలో ప్రదర్శించింది. కేవలం 15 నిమిషాల్లోనే పూర్తిగా రీచార్జికానున్న ఈ మూడు చక్రాల వాహనం వ్యక్తిగత వ్యవస్థాపకులకోసం తీర్చిదిద్దినట్లు వెల్లడించింది.

### న్యూమరస్ ఈ–స్కూటర్

బెంగళూరుకు చెందిన ఈవీ స్కూటర్ల తయారీ సంస్థ న్యూమరస్ మోటర్స్..దేశీయ మార్కెట్లోకి రూ.1.09 లక్షల విలువైన ఈ–స్కూటర్ డిప్లాస్ మ్యాక్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. సింగిల్ చార్జింగ్‌తో 140 కిలోమీటర్లు ప్రయాణించే ఈ స్కూటర్ గంటకు 63 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోనున్నది. 3 నుంచి 4 గంటలలోపే బ్యాటరీ పూర్తిస్థాయిలో రీచార్జికానున్నది. ప్రస్తుతం 14 నగరాల్లో మాత్రమే వాహనాలను విక్రయిస్తుండగా, వచ్చే ఆర్థిక సంవత్సరం చివరినాటికి వీటి సంఖ్యను 170కి పెంచుకోనున్నట్లు ప్రకటించింది.

### ఎకా ఎలక్ట్రిక్ ట్రక్కు

విద్యుత్‌తో నడిచే కమర్షియల్ వాహన తయారీ సంస్థ ఎకా మొబిలిటీ..తాజాగా ఎలక్ట్రిక్ ట్రక్కు, ఆరుగురు కూర్చోవడానికి వీలుండే రవాణా వాహనాన్ని సైతం ఆవిష్కరించింది. ఎకా 55టీ పేరుతో పిలిచే ఈ ఎలక్ట్రిక్ హెవీ–డ్యూటీ ట్రక్కు సింగిల్ చార్జింగ్‌తో 200 కిలోమీటర్లు, 43 వేల కిలోల లోడ్ కెపాసిటీ, ఫాస్ట్–చార్జింగ్ సదుపాయంతో తయారు చేసింది. దేశీయ ఆటోమొబైల్ రంగంపై తమకున్న కమిట్‌మెంట్‌కు ఈ నూతన వాహనాలు నిదర్శనమని, తాజాగా ఎలక్ట్రిక్ బస్సులు, ట్రక్కులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332